నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 29-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 173 పేజీలు:6 వెల: రూ.1/-

హార్టికల్చర్ ఆఫీసర్ నియామక పరీక్ష వాయిదా.. కొత్త తేదీ ప్రకటన

హైదరాబాద్, మార్చి 28: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ .. డైరెక్టరేట్ ఆఫ్ హార్టికల్చర్ పరిధిలోని హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టుల నియామక పరీక్షలను వాయిదా వేసింది. ఈ మేరకు మాఖాఅ ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే నెల 4న జరగాల్సిన హార్టికల్చర్ ఆఫీసర్ నియామక పరీక్షను.. జూన్ 17వ తేదీకి రీ షెడ్యూల్ చేసినట్లుఅ ఆ ప్రకటనలో తెలిపింది.జూన్ 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష ఉంటుందని వెల్లడించింది. 22 మంది హార్టికల్చర్ ఆఫీసర్ల నియామకం కోసం టీఎస్‌పీఎస్‌సీ 2022 డిసెంబర్ 22న నోటిఫికేషన్ విడుదల చేసింది.

డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి

-సబిత ఇంద్ర రెడ్డి కలిసిన నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్ ముదిరాజ్

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 26 వేల టీచర్ పోస్టు భర్తీ చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న 16 వేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పిఈటి పోస్టులో తో పాటు అన్ని భర్తీ చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్ ముదిరాజ్ ఈరోజు ఎడ్యుకేషన్ మినిస్టర్ సబిత ఇంద్ర రెడ్డి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి టెట్ నోటిఫికేషన్ నిర్వహించాలని మంత్రి గారితో చర్చించారు నోటిఫికేషన్ లేక చాలా నెలలు అవుతున్న ప్రభుత్వ పాఠశాలల పై దృష్టి పెట్టకపోవడం సోషనీయాంశం ఎందుకంటే ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని చెప్పి ఇప్పటివరకు వాటిని అభివృద్ధి పథకంలో పెట్టకపోవడం కావాల్సిన టీచర్ పోస్టులను భర్తీ చేయకపోవడం విద్యార్థులకు నిరుద్యోగులకు ఒక కలలాగే మిగిలిపోతుంది అని భయం పుట్టుకుందన్నారు. ఎలక్షన్ కాకముందే నోటిఫికేషన్ విడుదల చేసి ఎగ్జామ్ కు 6 నుంచి ఎనిమిది నెలలకు అడుగు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మొబైల్ ఫోన్లను తెరిచేందుకు సిద్ధమయిన ఈడీ

- హాజరుకావాలని కవిత ఈడీ లేఖ

న్యూఢిల్లీ మార్చ్ 28 : ఎమ్మెల్సీ కవిత కు ఈడీ జాయింట్ డైరెక్టర్ లేఖ రాశారు. తాము కవిత అందించిన మొబైల్ ఫోన్ల ను తెరిచేందుకు సిద్ధమయ్యామని లేఖలో తెలిపారు. ఫోన్లు ఓపెన్ చేసేటప్పుడు స్వయంగా హాజరుకావడం లేదా తన ప్రతినిధిని పంపాల్సిందిగా లేఖలో ఈడీ పేర్కొంది. కవిత తరపున ఈడీ కార్యాలయానికి బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ వెళ్లనున్నారు.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు వచ్చిన ఎమ్మెల్సీ కవిత వ్యక్తిగత మొబైల్‌ను మొదటిసారి విచారణకు వెళ్లినప్పుడే ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆమె బ్యాంక్ స్టేట్మెంట్, బిజినెస్‌కు సంబంధించిన కీలక పత్రాలను తన న్యాయవాది సోమా భరత్ ద్వారా ఈడీకి పంపారు. తరువాత రెండోరోజు కవిత విచారణకు హాజరైన క్రమంలో కొన్ని మొబైల్ ఫోన్స్‌ను ఈడీ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఈడీ ఎదుట హాజరయ్యే ముందు మొబైల్ ఫోన్లను సీల్డ్ కవర్‌లో మీడియాకు చూపించారు. నిజానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాట్ టాపిక్‌గా మారారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాలంటూ నోటీసులు ఇవ్వగా.. ఆమె రెండు సార్లు హాజరయ్యారు. ఆమె ఈడీ విచారణకు హాజరైన ప్రతిసారీ.. కవితను అరెస్ట్ చేస్తారా లేకుంటే.. కవిత సేఫ్‌గా తిరిగి ఇంటికొస్తారా..? అనేదానిపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కవిత ఇవాళ ఈడీకి సమర్పించిన మొబైల్స్ కొత్తవా..? లేకుంటే పాతవా..? అనే దానిపై కూడా చర్చ జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే కవిత ఫోన్ల చుట్టూనే ఇప్పుడు ఢిల్లీ లిక్కర్ కేసు విచారణ జరుగుతోందని చెప్పుకోవచ్చు. ఇంతకీ ఆ మొబైల్స్‌లో ఏముంది? అనేది ఆసక్తికరంగా మారింది.

రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి

- అధికారులను ఆదేశించారు- ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశించారు. ప్రగతి భవన్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురిసిన విషయం తెలిసింది. భారీగా కురిసిన వడగళ్లకు భారీగా పంట నష్టం జరిగింది. ఈ క్రమంలోనే పంటలను పరిశీలించిన సీఎం కేసీఆర్ అక్కడికక్కడే ఎకరానికి రూ.10వేలు పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అప్పటికప్పుడే జీవోను సైతం విడుదల చేయించారు.ఈ సందర్భంగా పంట నష్టంపై అధికారులతో చర్చించారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎకరాకు రూ.10వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు చెప్పారు. క్లస్టర్ల వారీగా సర్వే చేయించి పంట నష్టం వివరాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా రెండో విడత గొర్రెల పంపిణీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని చెప్పారు. కలెక్టర్ల నేతృత్వంలోనే గొర్రెల కొనుగోలు చేపట్టాలని స్పష్టం చేశారు. సొంత స్థలం ఉన్న వారికి రూ.3లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు.గృహలక్ష్మి పథకానికి విధివిధానాలు రూపొందించాలని చెప్పారు. దాంతో పాటు పోడు భూముల పట్టాల పంపిణీ కోసం త్వరలోనే తేదీ ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన కేబినెట్ సమావేశంలో రెండో విడత గొర్రెల పంపిణీ, గృహలక్ష్మి పథకం ప్రారంభించడంతో పాటు పోడు భూముల పట్టాలను పంపిణీ చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అధికారులకు ఆయా పథకాలపై మరోసారి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి సీతారాముల కల్యాణ నిర్వహణకు రూ.కోటి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించాలని, భక్తులకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.

టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసులో నిందితులకు ముగిసిన సిట్ కస్టడీ

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసులో నిందితులకు సిట్ కస్టడీ ముగిసింది. ప్రవీణ్, రాజశేఖర్, డాక్యా, రాజేశ్వర్‌కు కస్టడీ ముగిసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. నలుగురు నిందితులను నాంపల్లి కోర్టులో హాజరుపర్చామని ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు పేర్కొన్నారు. విచారణలో నిందితులు సిట్ అధికారులకు కీలక విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది.టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో నలుగురు నిందితులను మూడో రోజు విచారణలో భాగంగా మంగళవారం ఉదయం నిందితులు ప్రవీణ్, రాజశేఖర్, డాక్యా, రాజేశ్వర్‌లను పోలీసులు సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈ కేసులో ఇప్పటికే సిట్ అధికారులు 15 మందిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో ఇద్దరిని అదుపులోకి తీసుకొని సిట్ విచారించింది. ఏఈ ప్రశ్నాపత్ర లీకేజీ నిందితులు డాక్యా అండ్ టీం ఎంతమందికి పేపర్ అమ్మారనే విషయాలు రాబట్టే పనిలో సిట్ అధికారులు ఉన్నారు. రేణుక, డాక్యా నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు అత్యధికంగా ప్రశ్నాపత్రాలు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.లీకేజ్‌లో భాగంగా చైన్ ప్రాసెస్‌పై సిట్ లోతుగా దర్యాప్తు చేస్తోంది. అక్టోబర్ 1న శంకర్ లక్ష్మి డైరీలో పాస్ వర్డ్‌ను ప్రవీణ్ కొట్టేసినట్లు తెలిసింది. గ్రూప్ 1, ఏఈ, టౌన్ ప్లానింగ్ పేపర్లు అన్ని అక్టోబర్‌లోనే ప్రవీణ్, రాజశేఖర్ కొట్టేసినట్లు సిట్ గుర్తించింది.

మాతా శిశు మరణాలు తగ్గుముఖంలో దేశంలోనే మూడో స్థానంలో తెలంగాణా

-రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ఁ : రాష్ట్రంలో మాతా శిశు మరణాలు తగ్గుముఖం పట్టి దేశంలోనే మూడో స్థానంలో

ఉన్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుస్పష్టం చేశారు. నిమ్స్‌కు అనుబంధంగా.. ఎర్రమంజిల్‌లో నిర్మించే 200 పడకల మాతా, శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎంసీహెచ్సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను మొదటిసారిగా రాష్ట్రంలో తొలిసారిగా హైదరాబాద్)లో ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. గతంలో రాష్ట్రంలో మూడు ఎంసీహెచ్ ఆస్పత్రులు మాత్రమే ఉండే. ఆ సంఖ్యను 27కు పెంచుకున్నాం. తద్వారా గొప్ప ఫలితాలు వచ్చాయి. ఎంసీహెచ్ ఆస్పత్రుల నిర్మాణానికి రూ. 499 కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎంసీహెచ్ ఆస్పత్రులను 27కు పెంచడంతో మాతా శిశు మరణాలు తగ్గాయి. తెలంగాణ ఏర్పడక ముందు మాతా మరణాలు ప్రతి లక్షకు 92 మరణాలు ఉండే.. దాన్ని 43కు తగ్గించగలిగాం. ప్రతి లక్షకు శిశు మరణాలు 36 ఉంటే 21కి తగ్గించుకున్నాం అని తెలిపారు. మాతాశిశు మరణాలు తగ్గుముఖం పట్టి దేశంలో మూడో స్థానంలో ఉన్నాం. మొదటి స్థానానికి వెళ్లాల్సిన అవసరం ఉంది. అందుకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల అవసరం ఉందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.గాంధీలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ, నిమ్స్‌లో 200 పడకలు, అల్వాల్‌లో కూడా 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిమ్స్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న ఎంసీహెచ్ ఆస్పత్రిని రూ. 55 కోట్లతో 4 అంతస్తుల్లో 200 పడకలతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వ కృషి చేస్తుంది. ప్రభుత్వ రంగంలో కానీ, ప్రయివేటు రంగంలో కానీ 100 పడకల డయాలసిస్ యూనిట్ ఎక్కడా లేదు. నిమ్స్‌లో కేవలం 34 డయాలసిస్ బెడ్లు మాత్రమే ఉన్నాయి.. వాటిని 100కు పెంచుకుంటున్నాం. దీంతో దాదాపు 1500 మంది రోగులు డయాలసిస్ సేవలు పొందుతారు. వీరందరికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందిస్తున్నాం. డయాలసిస్ రోగులను కాపాడుకునేందుకు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేస్తున్నాం. ఆసరా పెన్షన్లు, ఉచిత బస్ పాస్‌లను కూడా అందిస్తున్నాం. ఇవాళ నిమ్స్‌లో రూ. 9 కోట్లతో కొత్త ఎంఆర్ఐ మెషీన్‌ను ప్రారంభిస్తున్నాం. 34 మంది కొత్త అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్నాం. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులను పెంచుతున్నామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

దేశంలో కొనసాగుతోన్న కరోనా వైరస్ వ్యాప్తి

-వేలకు చేరువలో దేశంలో యాక్టివ్ కేసులు

న్యూ డిల్లీ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గత వారం రోజుల నుంచి కొత్త కేసులు భారీ స్థాయిలో నమోదవుతున్నాయి. అయితే, నిన్నమొన్నటితోపోలిస్తే నేడు కొత్త కేసుల్లో స్వల్ప తగ్గుదల కనిపిస్తోంది. వరుసగా రెండు రోజులు 1,800లకు పైనే నమోదైన కొత్త కేసులు.. నేడు 1,500వేలకు పడిపోయాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గత 24 గంటల్లో 1,20,958 మందికి వైరస్ నిర్ధారణ పరీక్షలు చేయగా.. 1,573 కొత్త కేసులు బయటపడ్డాయి. దీంతో దేశంలో ఇప్పటి వరకు కొవిడ్ బారిన పడిన వారి సంఖ్య 4,47,07, 525కి చేరింది.ఇక దేశంలో యాక్టివ్ కేసులు 11వేలకు చేరువలో ఉన్నాయి. ప్రస్తుతం 10,981 కేసులు యాక్టివ్‌గా ఉన్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు కరోనా కారణంగా ఒక్క కేరళ లోనే నలుగురు మృతి చెందారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 5,30,841కి చేరింది. మరోవైపు కరోనా మహమ్మారి నుంచి 4,41,65,703 మంది కోలుకున్నారు.ఇక ఇప్పటివరకు నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 0.02 శాతం మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. రికవరీ రేటు 98.79 శాతంగా, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 220.65 (220,65,65,361) కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

అర్హులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, మార్చి 28:కొత్తగా ఆసరా పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు ఆసరా పెన్షన్ కార్డులను, డబుల్ బెడ్ రూం ఇండ్లను అందజేయాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మాసాబ్ ట్యాంక్ లోని తన కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న ఆసరా పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు, దళిత బంధు) తదితర కార్యక్రమాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లో ఆసరా కార్డులను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు విచారణ జరిపి అర్హులకు మంజూరు చేయాలని చెప్పారు. పెన్షన్ల సమస్య సత్వర పరిష్కారానికి ప్రత్యేక సెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. దళితు బంధు కింద నియోజకవర్గ పరిధిలో వందమంది లబ్ధిదారులకు అందించిన యూనిట్లు ఉన్నాయా, సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పరిశీలించాలని వివరించారు.

రెండో విడతలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నదని తెలిపారు.

లబ్ధిదారులకు ఎక్కువ ప్రయోజనం చేకూర్చే యూనిట్ లను ఎంపిక చేసుకొనే విధంగా అవగాహన కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రజల నీటి అవసరాలను తీర్చడానికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి బోర్ వెల్స్ ఏర్పాటు చేస్తున్నా వాటికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ అమయ్ కుమార్, ఆర్డీవో వసంత, తాసీల్దార్లు శైలజ, విష్ణు సాగర్, అన్వర్ హుస్సేన్, అయ్యప్ప, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేశ్, హౌసింగ్ ఈఈ వెంకటదాసు రెడ్డి పాల్గొన్నారు.

దళిత బంధులో అక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి : మంత్రికొప్పుల

హైదరాబాద్, మార్చి 28: దళిత బంధులో అక్రమాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్షసమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత బంధు క్రింద వచ్చిన దరఖాస్తులను కిందిస్థాయిలో పరిశీలించి పక్కాగా అమలు చేయాలని అన్నారు.

కార్పొరేషన్ ఈడీలు ఫీల్డ్ లో తిరిగాలని సూచించారు. లబ్ధిదారులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దళిత బంధు ద్వారా లబ్ధి పొందుతున్న వారీ నెల ఆదాయం వస్తుందో కూడా తెలుసుకోవాలని అన్నారు.దళిత బంధులో అమలు చేస్తున్న కొన్ని స్కీమ్స్ లు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు ఇచ్చిన దళిత బంధు స్కీ?ం విజయవంతంగా నడుస్తున్న వాటిపై అవగాహన పెంచాలన్నారు. అలాంటి వాటిని ఎక్కువ లబ్ధిదారులకు వచ్చేలా చూడాలని ఆదేశించారు.

దళిత బంధు కింద అందజేసిన యూనిట్స్ ఎక్కడ కూడా ఫెయిల్ కావద్దని పేర్కొన్నారు. ఆవులు, బర్రెలు ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు వాటి పెంపకంపై ఎప్పటికప్పుడూ పశు వైద్యుల చేత వాటి ఆరోగ్యం పై వైద్యుల సలహాలు సూచనలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మెక్సికోలో ఘోర అగ్ని ప్రమాదం.. 39 మంది దుర్మరణం

న్యూఢిల్లీ, మార్చి 28:మెక్సికోలోని ఓ శరణార్థి కేంద్రంలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 39 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 29 మందికి కాలిన గాయాలయ్యాయి. సొంత దేశంలో ఉండలేక, అగ్రరాజ్యం అమెరికాలో ఆశ్రయం కోసం ఎదురుచూస్తూ అగ్ని కీలలకు బలైపోయారు. శరణార్థులు పరుపులకు నిప్పంటించడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది.

శరణార్థి కేంద్రం నుంచి తమను బయటకు పంపిస్తున్నారనే ప్రచారం జరగడంతో వలసదారులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ నిరసనల్లో భాగంగానే కొందరు శరణార్థి కేంద్రంలోని పరుపులకు నిప్పంటించడంతో మంటలు వ్యాపించాయి. అమెరికా-మెక్సికో సరిహద్దులోని చిహువాహువా రాష్ట్రం సియుడాడ్ జువారెజ్‌లోని శరణార్థుల కేంద్రంలో ఈ దుర్ఘటన జరిగింది.

వేర్వేరు దేశాల నుంచి మెక్సికోకు వచ్చే వలసదారులు అమెరికాలోకి ప్రవేశించేందుకు సియుడాడ్ జువారెజ్ ముఖ్యమైన ప్రాంతం. అగ్రరాజ్యం ఆశ్రయం కోరిన అనేక మంది అధికారిక ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇక్కడి శరణార్థుల కేంద్రంలోనే ఉంటారు. ఈ క్రమంలో అక్కడ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఏం జరుగుతుందో తెలిసేలోపే 39 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై మెక్సికో అటార్నీ జనరల్? కార్యాలయం దర్యాప్తునకు ఆదేశించింది.

తెలుగోళ్లు తెలుగులో మాట్లాడకపోతే ఎవరికీ మంచిది కాదు: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 28: తెలంగాణ ప్రభుత్వం నింపిన స్ఫూర్తితో చెరువుల పరిరక్షణకు పలు కార్పొరేట్ కంపెనీలు ముందుకొచ్చాయి. సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో జీహెచ్ఎంసీ పరిధిలోని 25, హెచ్ఎండీఏ పరిధిలోని 25 చెరువుల అభివృద్ధికి చేయూతనిచ్చేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా క్రెడాయి ప్రెసిడెంట్ రామకృష్ణారావు, నరెడ్కో ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి మాట్లాడారు. వాళ్ల తర్వాత రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. తన ప్రసంగం మొదలుపెట్టగానే ముందుగా.. రామకృష్ణారావు, సునీల్ రెడ్డికి మంత్రి కేటీఆర్ ఓ కండీషన్ పెట్టారు. తర్వాత మీటింగ్‌లో కచ్చితంగా తెలుగులోనే మాట్లాడాలని సూచించారు.

మాతాశిశు మరణాలను తగ్గించేందుకే ఎంసీహెచ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 28: రాష్ట్రంలో మాతా శిశు మరణాలు తగ్గుముఖం పట్టి దేశంలోనే మూడో స్థానంలో ఉన్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. నిమ్స్ కు అనుబంధంగా.. ఎర్రమంజిల్‌లో నిర్మించే 200 పడకల మాతా, శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు మంగళవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎంసీహెచ్(సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను మొదటిసారిగా రాష్ట్రంలో తొలిసారిగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. గతంలో రాష్ట్రంలో మూడు ఎంసీహెచ్ ఆస్పత్రులు మాత్రమే ఉండే. ఆ సంఖ్యను 27కు పెంచుకున్నాం. తద్వారా గొప్ప ఫలితాలు వచ్చాయి. ఎంసీహెచ్ ఆస్పత్రుల నిర్మాణానికి రూ. 499 కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎంసీహెచ్ ఆస్పత్రులను 27కు పెంచడంతో మాతా శిశు మరణాలు తగ్గాయి. తెలంగాణ ఏర్పడక ముందు మాతా మరణాలు ప్రతి లక్షకు 92 మరణాలు ఉండే.. దాన్ని 43కు2 తగ్గించగలిగాం. ప్రతి లక్షకు శిశు మరణాలు 36 ఉంటే 21కి తగ్గించుకున్నాం అని తెలిపారు. మాతాశిశు మరణాలు తగ్గుముఖం పట్టి దేశంలో మూడో స్థానంలో ఉన్నాం. మొదటి స్థానానికి వెళ్లాల్సిన అవసరం ఉంది. అందుకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల అవసరం ఉందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.గాంధీలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ, నిమ్స్‌లో 200 పడకలు, అల్వాల్‌లో కూడా 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిమ్స్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న ఎంసీహెచ్ ఆస్పత్రిని రూ. 55 కోట్లతో 4 అంతస్తుల్లో 200 పడకలతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వ కృషి చేస్తుంది. ప్రభుత్వ రంగంలో కానీ, ప్రయివేటు రంగంలో కానీ 100 పడకల డయాలసిస్ యూనిట్ ఎక్కడా లేదు. నిమ్స్‌లో కేవలం 34 డయాలసిస్ బెడ్లు మాత్రమే ఉన్నాయి.. వాటిని 100కు పెంచుకుంటున్నాం. దీంతో దాదాపు 1500 మంది రోగులు డయాలసిస్ సేవలు పొందుతారు. వీరందరికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందిస్తున్నాం. డయాలసిస్ రోగులను కాపాడుకునేందుకు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేస్తున్నాం. ఆసరా పెన్షన్లు, ఉచిత బస్ పాస్‌లను కూడా అందిస్తున్నాం. ఇవాళ నిమ్స్‌లో రూ. 9 కోట్లతో కొత్త ఎంఆర్ఐ మెషీన్‌ను ప్రారంభిస్తున్నాం.

చరిత్రలో నేటినిజం



(మార్చి 29 నటుడు ఉత్పలదత్ జననం...)

-రాధశ్రీ

సెల్:9494481210



2070 నాటికి జీరో కార్బన్ ఉద్గార దేశంగా భారతం?!

విచక్షణారహితంగా శిలాజ ఇంధనాలను (ఫాజిల్ ఫుయల్స్) వినియోగంతో పర్యావరణంలో కార్బన్ ఉద్గారాలు పెరగడంతో భూతాపం, వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రవాణా, స్టీల్, సిమెంట్, ఎరువులు, పెట్రో కెమికల్స్ లాంటి పరిశ్రమల్లో తరిగే శిలాజ ఇంధనాల వినియోగం అధికంగా కొనసాగుతోంది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా తరగని పునరుత్పాదక శక్తి వనరులను అభివృద్ధి చేయడం తక్షణావసరంగా భావించాలి. సౌర, పవన, అలల, హరిత హైడ్రోజన్ లాంటి శిలాజేతర శక్తి వనరులను ప్రోత్సహిస్తూ క్రమంగా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలి. ఇదే క్రమంలో భారతం పటిష్ట అడుగులు వేస్తూ 2030 నాటికి 50 మిలియన్ మెట్రిక్ టన్నుల (యంయంటీ) పునరుత్పాదక శక్తి ఉత్పత్తులు చేయడానికి మన దేశం ప్రణాళికలు రచిస్తున్నది.

2070 నాటికి 'జీరో కార్బన్ ఉద్గార' భారతం:

2070 నాటికి జీరో కార్బన్ ఎమిషన్ కల సాకారం చేసుకునే ఇండియా ప్రయత్నాల్లో భాగంగా 2023 కేంద్ర బడ్జెట్‌లో రూ: 19,744 కోట్లు కేటాయించి 'నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్'ను ఏర్పాటు చేయడం, 17,490 కోట్లతో సైట్(స్ట్రాటజిక్ ఇంటర్వెన్షన్స్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్) ప్రోగ్రామ్ తీసుకురావడం, 1,466 కోట్లతో పైలెట్ ప్రాజెక్టులు, 400 కోట్లతో ఆర్ అండ్ బి, 388 కోట్లతో ఇతర ప్రోత్సాహక నిధులు కేటాయించడం సముచితంగా ఉన్నది. భవిష్యత్తులోపరిశ్రమలు గ్రీన్ హైడ్రోజన్ (హరిత ఉదజని) ఇంధనాన్ని వాడుతూ ప్రమాదకర కార్బన్ ఉద్గారాలను కట్టిడి చేయవల్సిన అగత్యం ఏర్పడింది. నీటి అణువును ఎలక్ట్రాలిసిస్ (విద్యుద్విశ్లేణ) ప్రక్రియ ద్వారా విచ్ఛిన్నం చేస్తూ హరిత హైడ్రోజన్ ఉత్పత్తి చేయడంలో వాణిజ్యపరమైన సఫలత సాధించిన నాడు ప్రపంచ పర్యావరణ ఆరోగ్యానికి శుభ పరిణామంగా మారుతుందని నిపుణులు భావిస్తున్నారు. మీథేన్ వాయువు నుంచి కాలుష్య కారక కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేసే కోల్‌ను వాడుతూ ఉత్పత్తి చేసే ఉదజని ఇంధనాన్ని 'గ్రే (బూడిద రంగు) లేదా బ్లూ లేదా బ్లాక్ హైడ్రోజన్'గా పిలుస్తారు.

పారిశ్రామిక ఇంధనంగా హరిత ఉదజని:

హరిత ఉదజని వినియోగంలో రవాణా, భారీ పరిశ్రమలు, ఏవియేషన్, పవర్ స్టోరేజ్ రంగాలు సఫలత సాధించిన నాడు కాలుష్య ప్రమాదాలు దూరం అవుతాయి. హరిత హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగాలను పెంచడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు కలిసి పని చేయాల్సి ఉంటుంది. హరిత ఉదజని వాడకాన్ని దేశీయంగా పెంచిన తరువాతనే అంతర్జాతీయ మార్కెట్ గూర్చి ఆలోచించాలి. ప్రపంచంలోనే 2వ అతి పెద్ద స్టీల్ ఉత్పత్తి కేంద్రంగా పేరు తెచ్చుకున్న ఇండియాలో హరిత హైడ్రోజన్ వినియోగంలో స్టీల్ పరిశ్రమలు సఫలం కావాలి. ఇతర దేశాలతో పోల్చితే భారతంలో హరిత హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగం చాలా తక్కువగా ఉంది. హైడ్రోజన్ వాయువు రవాణా ఖరీదైనదే కాకుండా కష్టంగా కూడా ఉంటుందని తెలుసుకోవాలి. హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు తగ్గించడానికి, రవాణా సులభంగా జరగడానికి అంతర్జాతీయంగా దేశాల మధ్య పూర్తి అవగాహన కల్పించాలి. జీ-20 దేశాల సమూహానికి అధ్యక్ష బాధ్యతలో ఉన్న భారతం హరిత హైడ్రోజన్ విషయంలో ప్రముఖ పాత్ర వహించాల్సి ఉంది.

హరిత హైడ్రోజన్ సూపర్ పవర్‌గా ఇండియా:

21వ శతాబ్దపు పారిశ్రామిక పునరుత్పాదక శక్తి వనరుగా హరిత హైడ్రోజన్ ప్రధాన భూమికను నిర్వహించనుందని నమ్మాలి. ఇండియాలో సాలీనా 5 యంయంటీల హరిత హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. 2030 నాటికి దాదాపు 8 లక్షల కోట్లను వెచ్చిస్తూ 6 లక్షల ఉద్యోగాలను కల్పించనున్నారు. నేడు ప్రపంచ మార్కెట్లో ఎలక్ట్రాలిసిస్ ద్వారా ఉత్పత్తి చేస్తున్న ఖరీదైన గ్రీన్ హైడ్రోజన్ మార్కెట్ ధర 4.10 - 7.00 డాలర్స్/కేజీ పలుకుతున్నది. గ్రీన్ హైడ్రోజన్‌తో పోల్చితే గ్రే లేదా బ్లూ హైడ్రోజన్ మార్కెట్ ధర తక్కువగా ఉన్నది. భారత్‌లో ఉత్పత్తి అవుతున్న గ్రీన్ హైడ్రోజన్ చవకగా కేజీకి ఒక డాలర్ పలకడం శుభపరిణామంగా గమనించాలి. హరిత హైడ్రోజన్‌ను చవకగా (కాస్ట్ - ఎఫెక్టివ్) తయారు చేస్తున్న దేశంగా ఇండియాకు మంచి పేరుండడం హర్షదాయకం. కార్బన్ ఉద్గారాలకు ఆస్కారమే లేని హరిత హైడ్రోజన్ వినియోగంతో పర్యవరణ పరిరక్షణకు మార్గం సుగమం అవుతుందని తెలుసుకుందాం. రాబోయే రోజుల్లో 'కాస్ట్-ఎఫెక్టివ్ గ్రీన్ హైడ్రోజన్' ఉత్పత్తి చేయడంలో ప్రపంచ దేశాలకు ఇండియా దారి దీపం కావాలని, హరిత హైడ్రోజన్ సూపర్ పవర్‌గా భారతం ఖ్యాతి గడించాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కొత్తగూడెం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

భద్రాద్రికొత్తగూడెం, మార్చి 28 (నేటినిజం ప్రతినిధి) :ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజక వర్గంలో మంగళవారం పర్యటించారు.పర్యటనలో భాగంగా చుంచుపల్లి,కొత్తగూడెం మున్సిపాలిటీలోని గ్రామాలను సందర్శించారు. చుంచుపల్లి మండలంలోని రాంపురము, అంబేద్కర్ నగర్ కాలనీ,పెనగడప, శ్రీనగర్ కాలనీ,మూలగూడెం, పనమాసాగర్,చుంచుపల్లి,గౌతుపూర్,పద్మపూర్ 4ఇన్ క్లైన్ గ్రామాలు,కొత్తగూడెం మున్సిపాలిటీలోని రామవరం ప్రాంతాల్లో పర్యటించారు.ఆయా ప్రాంతాల్లో ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించారు.అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు.ఆయా ప్రాంతాల్లోని పలుదేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.పలు శుభ కార్యక్రమాల్లో నూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ళ మురళి తదితరులు ఉన్నారు.

ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్ (ఐడెక్స్) పథకం

న్యూఢిల్లీ, మార్చి 28:ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలు, వ్యక్తిగత ఆవిష్కర్తలు, ఆర్‌డీ సంస్థలు, విద్యాసంస్థలు సహా పరిశ్రమలోని సంస్థల నుంచి రక్షణ, విమాన రంగంలో ఆవిష్కరణలు, సాంకేతిక వృద్ధిని సాధించే లక్ష్యంతో ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్ (ఐడెక్స్) విధివిధానాలను కేంద్రం తీసుకొచ్చింది. ఈ రంగంలో స్వయం సంవృద్ధి సాధన కోసం ఈ పథకాన్ని ప్రకటించింది. 2023 ఫిబ్రవరి 28 వరకు, 139 ఐడెక్స్ విజేతలకు గ్రాంట్లు/నిధులు అందించడం జరిగింది. విజయవంతమైన పరీక్షల తర్వాత, మూడు ఐడెక్స్ సంస్థలకు భద్రత దళాలు సరఫరా ఆర్డర్‌లు అందించాయి. అంతేకాకుండా, మరో 13 ఐడెక్స్ ఉత్పత్తుల కోసం "యాక్సెప్టెన్స్ ఆఫ్ నెసిసిటీ"కి మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది.

19 అనుబంధ భాగస్వామ్య ఇంక్యుబేటర్ల ద్వారా సాంకేతిక సాయాన్ని ఐడెక్స్ అందిస్తుంది. వివిధ ప్రభుత్వ సంస్థల వద్ద అందుబాటులో ఉన్న పరీక్ష కేంద్రాలు/మౌలిక సదుపాయాలను సులభంగా, వేగంగా ఉపయోగించుకోవడం, సులభమైన నిర్వహణ విధానాలు, తక్కువ నిబంధనల ద్వారా కలిసి ఆవిష్కరణలు రూపొందించడం వంటివి ఐడెక్స్ విజేతలకు అందుబాటులో ఉంటాయి. తద్వారా మొత్తం వ్యవస్థ వారికి అనుకూలంగా ఉంటుంది. కృత్రిమ మేధ, ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్)/ వర్చువల్ రియాలిటీ (వీఆర్), స్వతంత్ర/మానవరహిత పరిష్కారాలు, స్టెల్త్, డొమైన్ అవగాహన, సురక్షిత సమాచారం, సిమ్యులేషన్, నావిగేషన్, అంచనాల నిర్వహణ వంటి సాంకేతికతలు/డొమైన్‌లపై ఆవిష్కరణలను ఐడెక్స్ అందుబాటులోకి తీసుకొచ్చింది. తద్వారా, భారత భద్రత దళాలు తమ ప్రత్యర్థుల కంటే ఎక్కువ సాంకేతికతను కలిగి ఉన్నాయని నిర్ధరించడం దీని ఉద్దేశం.

రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ ఈ రోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని అందించారు.

డీ డీ యూ-జీ కే వై కింద 31,000 కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడంతో గ్రామీణ ఉపాధికి పెద్ద ప్రోత్సాహం

న్యూఢిల్లీ, మార్చి 28:గ్రామీణ ఉపాధికి పెద్ద ఊతంగా, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఓఖీఆ) 19 మంది అంతర్గత యజమానులతో అవగాహన ఒప్పందం (ఓజ) కుదుర్చుకుంది. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (ఆఆజ-ఉఐజ) కింద 31,067 మంది గ్రామీణ పేద యువకులకు శిక్షణ మరియు లాభదాయకమైన ఉపాధిని కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. 6 నెలల కనీస కాలానికి నెలకు కనీస వేతనం 10000/రేపు న్యూఢిల్లీలో జరిగే ఎంఓయూ సంతకాల కార్యక్రమానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా, డీ డీ యూ-జీ కే వై కింద ఇలాంటి శిక్షణ పొందిన మరియు అంతర్గత యజమానుల వద్ద ఉంచబడిన కొంతమంది అభ్యర్థులకు కూడా ఆయన అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేస్తారు.

శ్రీ గిరిరాజ్ సింగ్ సూచనల ఆధారంగా, అభ్యర్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొంది, ఉపాధి పొందేలా డీ డీ యూ-జీ కే వై కింద అంతర్గత యజమానులతో మార్గదర్శకాలను ఎం ఓ ఆర్ డీ ప్రారంభించింది. అంతర్గత యజమానులతో మోడల్ గ్రామీణ యువకులను, నైపుణ్యాన్ని ఎంపిక చేసుకోవడానికి యజమానిని అనుమతిస్తుంది వారిని తన స్వంత సంస్థ / సోదరి సంస్థ / అనుబంధ సంస్థలలో ఒకదానిలో నియమించుకోవచ్చు.

ఆర్ టీ డీ (రిక్రూట్, ట్రైన్ డ డిప్లాయ్) మోడల్ ఒక వైపు పరిశ్రమ అవసరాలను తీర్చడానికి మరియు మరో వైపు గ్రామీణ యువతకు స్థిరమైన ఉపాధి ని అందించడానికి రూపకల్పన చేయబడింది. ఈ విధానం పరిశ్రమ, ప్రభుత్వం, గ్రామీణ పేద యువతకు విజయవంతమైన పరిస్థితిని కలిగిస్తుంది. పరిశ్రమ తన అవసరానికి అనుగుణంగా ఉద్యోగ స్థలంలోనే మరింత శిక్షణను అందించగలదు, అయితే ప్రభుత్వం గ్రామీణ పేద యువత అభ్యర్థులకు ఎక్కువ కాలం ప్లేస్‌మెంట్‌లను (కనీస ఆరు నెలలు) అందిస్తుంది.

పరిశ్రమలు డీ డీ యూ-జీ కే వై కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించడం కోసం అందించిన ప్రయోజనాల కారణంగా పరిశ్రమ యొక్క ప్రత్యక్ష ప్రమేయాన్ని అంతర్గత ఉపాధి మార్గదర్శకాలు పెంచుతాయి, తద్వారా గ్రామీణ యువకులకు పెద్ద మొత్తంలో ఉపాధి లభించేలా చేస్తుంది. అంతర్గత యజమానులకు అందించిన ప్రయోజనాల్లో కొన్ని: లక్ష్య కేటాయింపులో అత్యంత ప్రాధాన్యత, వనితీరు బ్యాంక్ గ్యారెంటీ మినహాయింపు, నాణ్యత మదింపు ప్రక్రియ మరియు ఫీజుల మినహాయింపు, శిక్షణా కేంద్రం యొక్క తగిన శ్రద్ధ మరియు కార్యకలాపాలను సులభతరం చేయడానికి డీ డీ యూ-జీ కే వై యొక్క కొన్ని ఇతర ఆదేశాలు. పరిశ్రమలు, ఎం ఓ ఆర్ డీ తో 3 సంవత్సరాల కాలానికి చేసుకున్న అవగాహన ఒప్పందాలు, పరిశ్రమలకు కూడా ఉద్యోగ ప్రదేశంలో శిక్షణ పొందిన మానవశక్తిని పొందడం, అరుగుదల తరుగుదల తగ్గించటం, మెరుగైన పనితీరు, ప్రభుత్వం వల్ల శిక్షణ ఖర్చులను తగ్గిడం వంటి ముఖ్యమైన ప్రయోజనాలు కలుగుతాయి.

అయితే, అంతర్గత ఉపాదిలో శిక్షణ పొందిన అభ్యర్థులందరికీ క్యాప్టివ్ (ఇన్-హౌస్) ప్లేస్‌మెంట్‌ను అందించాలి మరియు కనీసం 70% 6 నెలల లోపు శిక్షణా కోర్సులకు శిక్షణ పొందిన అభ్యర్థులకు 6 నెలల పాటు కనీస వేతనం రూ. 10,000 , 6 నెలల కంటే ఎక్కువ శిక్షణా కోర్సులకు రూ.12,000.కనీస వేతనం.

డీ డీ యూ-జీ కే వై యొక్క ప్రాథమిక లక్ష్యం గ్రామీణ యువతకు నైపుణ్యం తర్వాత స్థిరమైన పద్ధతిలో లాభదాయకమైన ఉపాధిని అందించడం, అందుకే 2020 సంవత్సరంలో అంత్యోదయ దివస్ సందర్భంగా అంతర్గత ఉపాది అనే భావనను ఊహించి ప్రారంభించబడింది.

పులివెందులలో కాల్పుల కలకలం

-ఒక వ్యక్తి మృతి ..మరో వ్యక్తి కి తీవ్ర గాయాలు
-కాల్పులు జరిపిన వ్యక్తి పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగు బాటు

పులివెందుల మ్నర్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు అయిన సునీల్ యాదవ్ కు బంధువు.. ఈకేసులో సీబీఐ అధికారుల విచారణ ఎదుర్కొన్న భరత్ యాదవ్ తాజాగా కడప జిల్లా పులివెందులలో కాల్పులు జరిపారు. పులివెందుల పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ ఆఫీసు వద్ద ఈకాల్పులు జరిగాయి. గతంలో భరత్ ను సీబీఐ అధికారులు ప్రశ్నించారు. ఇప్పుడు ఓ ఆర్థిక తగాదాలో భరత్ యాదవ్ కాల్పులు జరపడం.. ఒకరు మరణించడం.. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడం కడప జిల్లాలో చర్చనీయాంశమైంది.పులివెందులలో భరత్ కుమార్ యాదవ్ అనే వ్యక్తి జరిపిన కాల్పుల్లో దిలీప్ అనే వ్యక్తి మృతిచెందాడు. మరో వ్యక్తి భాషాకు తీవ్ర గాయాలయ్యాయి. డబ్బుల విషయంలో భరత్ కుమార్ యాదవ్ కు దిలీప్ కు మధ్య గొడవలు అయినట్టు సమాచారం. భరత్ కుమార్ దిలీప్ మధ్య ఆర్థిక వివాదాలు నడుస్తున్నాయని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే తాజాగా వీరి మధ్య ఘర్షణ జరిగిందని.ఇంటికి వెళ్లి తుపాకీ తీసుకువచ్చిన భరత్ కుమార్ యాదవ్ అక్కడే ఉన్న దిలీప్ మహబూబ్ పాషాలపై కాల్పులు జరిపాడు. ఐదు రౌండ్లు కాల్పాడని మహబూబ్ తెలిపాడు.గాయపడ్డ వీరిని వెంటనే స్థానికులు పులివెందులలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో దిలీప్ చనిపోయాడు. మహబూబ్ పాషా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది.కాల్పులు జరిపిన భరత్ కుమార్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయినట్లు తెలుస్తోంది. భరత్ కుమార్ గతంలో రిపోర్టర్ గా పనిచేసినట్టు ప్రచారం సాగుతోంది.

నాటుసారా, గంజాయి నిర్మూలనే లక్ష్యం : ఎస్పీ వకుల్ జిందాల్

అమరావతి, మార్చి 28:జిల్లాలో గంజాయి, నాటు సారాయి నియంత్రించాలని లక్ష్యంతోనే విడతల వారిగా పలు ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని టూ టౌన్ పోలీసులు అధికారులు మంగళవారం తెల్లవారి జామున కార్డాన్ సెర్చ్ చేపట్టారు. చీరాల 2వ పట్టణ ఇన్ స్పెక్టర్ జి.సోమశేఖర్ ఆధ్వర్యంలో చీరాల ఒన్ టౌన్ ఇన్ స్పెక్టర్ వి.మల్లికార్జునరావు, చీరాల రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఏ.మల్లికార్జునరావు, చీరాల 2వ పట్టణ ఎస్ఐలు పి.సురేష్, నాగరాజు, చంద్రావతి, చీరాల రూరల్ ఎస్.ఐ జనార్దన్ , సెబ్ అధికారులు, 40 మంది పోలీస్ సిబ్బందితో కలిసి చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోశయ్య కాలనీలో కార్డాన్ సెర్చ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నాటుసారా, గంజాయి నిర్మూలనే లక్ష్యంగా గతంలో నాటుసారా తయారు చేసిన ప్రదేశాలతో పాటుగా గంజాయి విక్రయించే అనుమానితుల గృహాలను, అనుమానిత ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. నాటుసారా తయారీ క్రయ, విక్రయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, తరచు నాటుసారా తయారీ క్రయ, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ అమలు పరుస్తున్నామని ఎస్పీ తెలిపారు.

ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంపొందించి సూక్ష్మ, చిన్న తరహా సంస్థల సమగ్ర అభివృద్ధికి సూక్ష్మ, చిన్న తరహా సంస్థల క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

న్యూఢిల్లీ, మార్చి 28:మహారాష్ట్రతో సహా దేశం వివిధ ప్రాంతాలలో సూక్ష్మ, చిన్న తరహా సంస్థల ? క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఓఇ-అఆఇ) క్లస్టర్ విధానాన్ని ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంపొందించి సూక్ష్మ, చిన్న తరహా సంస్థలు అభివృద్ధి చెందేలా చూసేందుకు పథకం అమలు జరుగుతోంది. క్లస్టర్ విధానం ద్వారా ఉమ్మడి సౌకర్యాల కల్పన కేంద్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని సమీకరించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో నూతన ఉమ్మడి సౌకర్యాల కల్పన కేంద్రాలను ఏర్పాటు చేయడం,ఇప్పటికే పారిశ్రామికవాడలు/ ప్రాంతాలు/ కర్మాగారాల సముదాయంలో ఇప్పటికే పనిచేస్తున్న కేంద్రాల స్థాయి పెంపొందించడానికి నిధులు వినియోగిస్తారు.

సాంప్రదాయ పరిశ్రమల ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంపొందించడానికి సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల సమీకరణ పథకాన్ని (ఆఈజఖీఎ) ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. దీనిలో భాగంగా సాంప్రదాయ పరిశ్రమలను ఒక సమూహంగా సమీకరించి సుస్థిర సమగ్ర అభివృద్ధి సాధించడానికి అవసరమైన సహాయ సహకారాలను ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అందిస్తుంది.

అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రాయోజిత పథకంగా సూక్ష్మ, చిన్న తరహా సంస్థల ? క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అమలు జరుగుతుంది. సమూహంలో ఉన్న పరిశ్రమల అవసరాలు గుర్తించి వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు.

సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల సమీకరణ పథకం కూడా కేంద్ర ప్రాయోజిత పథకంగా అమలు జరుగుతోంది. దేశం వివిధ ప్రాంతాల్లో భిన్న భౌగోళిక పరిస్థితుల్లో పనిచేస్తున్న సాంప్రదాయ పరిశ్రమలను గుర్తించి వాటి అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను అమలు చేస్తారు. పథకం అమలు చేయడానికి ఈశాన్య ప్రాంతం, కొండ ప్రాంతాలు, గిరిజన జిల్లాలు, ఆకాంక్షిత జిల్లాల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించారు. అర్హత, వ్యూహాలు, వెసులుబాటు, చేతి వృత్తి కళాకారులకు కలిగే ప్రయోజనం లాంటి అంశాలను పరిశీలించి ప్రతిపాదనలను ఆమోదిస్తారు.

సూక్ష్మ, చిన్న తరహా సంస్థల ? క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద మహారాష్ట్రలో 30 ఉమ్మడి సౌకర్యాల కల్పన కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు అయ్యాయి. వీటిలో 14 ప్రాజెక్టుల నిర్మాణం ఇప్పటికే పూర్తయింది.

సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల సమీకరణ పథకం కింద మహారాష్ట్రకు 27 క్లస్టర్లు మంజూరు అయ్యాయి. వీటిలో ఇప్పటికే 16 పనిచేస్తున్నాయి.

సూక్ష్మ, చిన్న తరహా సంస్థల ? క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద ప్రతిపాదనలకు వేగంగా ఆమోదం లభించేలా చూడడానికి నూతన మార్గదర్శకాలు జారీ అయ్యాయి.

సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల సమీకరణ పథకం కింద చేపట్టే పనులు 12-18 నెలల కాలంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. గతంలో ఈ గడువు మూడు సంవత్సరాలుగా ఉండేది. నూతన విధానం 2020 మార్చి నుంచి అమల్లోకి వచ్చింది.

ఈ సమాచారాన్ని ఈ రోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖ సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్ సింగ్ అందించారు.

డిఆర్‌డిఒ ద్వారా సాంకేతిక బదిలీ

న్యూఢిల్లీ, మార్చి 28:భారతీయ సైనిక దళాలు ఉపయోగించేందుకు డిఆర్‌డిఒ ఉత్పత్తుల నమూనా, అభివృద్ధిని డిఆర్‌డిఒ చేపట్టింది. విజయవంతమైన ఉత్పత్తి పరీక్ష, మూల్యాంకనం తర్వాత అదే సాంకేతికతను లైసెన్సింగ్ ఒప్పందం (ఎల్ ఎటిఒటి) పై సంతకం చేయడం ద్వారా భారీ ఉత్పత్తి కోసం భారతీయ పరిశ్రమలకు సాంకేతికతను బదిలీ చేస్తారు.

సాంకేతిక బదిలీ (టిఒటి) కోసం ప్రస్తుత డిఆర్‌డిఒ విధానం 19 ఆగస్టు 2019 నుంచి అమలులోకి వచ్చింది. నేటి వరకు, ఈ విధానం కింద డిఆర్‌డిఒ 670 పరిశ్రమలతో ఎల్ఎటిఒటిలపై సంతకాలు చేసింది.

డిఆర్‌డిఒ రక్షణ, ద్వంద వాడక సాంకేతికతలను ప్రైవేటు కంపెనీలకు బదిలీ చేస్తుంది.

డిఆర్‌డిఒకు, డిఆర్‌డిఒ అభివృద్ధి చేసిన సాంకేతికత బదిలీ చేసుకుంటున్న పరిశ్రమకు మధ్య చేసుకున్న ఎల్ఎటిఒటి ప్రకారం, స్వీకృత పరిశ్రమ తాము డిఆర్‌డిఒ నుంచి పొందిన సాంకేతికతను/ తయారీని డిఆర్‌డిఒ ఆమోదం లేకుండా వేరొకరికి బదిలీ చేయడం కానీ, సబ్‌లైసెన్స్ ఇవ్వడం కానీ చేయకూడదు. అంతేకాకుండా, ఎల్ఎటిఒటి కింద పేర్కొన్న ఉత్పత్తి అమలు లేదా తయారీ కోసం అవసరమైన డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, వారి సబ్‌కాంట్రాక్టర్లకు తప్ప మరెవరికీ సాంకేతికతను వెల్లడించడం కానీ, ఇవ్వడం లేదా సౌలభ్యతను కల్పించడం కానీ చేయకుండా ఉండేందుకు పరిశ్రమ తగిన చర్యలు అన్నీ తీసుకోవడానికి ఎల్ఎటిఒటి తప్పనిసరి చేస్తుంది. రక్షణ ఉత్పత్తి విభాగం జారీ చేసిన సెక్యూరిటీ మాన్యువల్ ఫర్ లైసెన్స్ డిఫెన్స్ ఇండస్ట్రీస్ ప్రకారం, జాతీయ భద్రత, రక్షణ ప్రయోజనా కోసం రక్షణ ఉత్పత్తుల ఉత్పత్తి, అమ్మకాలలో లైసెన్స్ పరిశ్రమ నిర్దేశించిన కనీస భద్రతా ప్రమాణాలను, ఇతర రక్షణ చర్యలను తీసుకోవాలి.

రాజ్యసభలో శ్రీ డెరెక్ ఒ బ్రియాన్ అడిగిన ప్రశ్నకు ఈ సమాచారాన్ని రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ సోమవారం ఇచ్చిన లిఖితపూర్వక జవాబులో వెల్లడించారు.

ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్న బీజేపీ సర్కార్ : కాంగ్రెస్ నేత కొండారెడ్డి

అమరావతి, మార్చి 28:దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యుడిగా తొలిగించినందుకు నిరసన కార్యక్రమాలు, నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను తగలపెట్టడం జరిగినది.

జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీని బీజేపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా భయపడే ప్రసక్తే లేదన్నారు. బిజెపి ప్రభుత్వం చేసిన అరాచకాలను రాహుల్ గాంధీ ఖండిస్తే అవి వక్రీకరిస్తూ బిజెపి ప్రభుత్వం చూపించడం జరుగుతుందన్నారు.

ప్రజల కోసం ఎప్పుడు పోరాటాలు చేస్తున్నటువంటి నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. నిరంజన్ మోడీ, ఆదాని, విజయ మాల్య లాంటి వారిని సపోర్ట్ చేస్తూ వారిని కాపాడటం నిజం కాదా అన్నారు.

రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలను వక్రీకరిస్తు న్యాయస్థానాలను కూడా తప్పుదోవ పట్టించి దోషిగా చిత్రీకరించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల అధ్యక్షులు కర్ణ పుల్లారెడ్డి, దర్శి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిమల్లె, పోలీస్ దొనకొండ మండల అధ్యక్షులు యద్దనపూడి చిన్నకోటయ్య, ముండ్లమూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి ప్రభుదాస్, కొచ్చేడు మండల అధ్యక్షులు కాటం రమణారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పుట్లూరు జయసింహారెడ్డి, తాళ్లూరు మండల అధ్యక్షులు కరిమల, పిసిసి సభ్యులు సాయికుమార్ పాల్గొన్నారు.

మోపెడ్ ను ఢీ కొట్టిన టిప్పర్.. దంపతులకు గాయాలు..

అమరావతి, మార్చి 28:మోపెడ్ ను టిప్పల్ ఢీకొని దంపతులకు గాయాలైన ఘటన దర్శిలోని తానచింతల గ్రామంలో చోటుచేసుకుంది. కురిచేడు గ్రామానికి చెందిన దంపతులు తానచింతల గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో తానచింతల, పోత వరం మలు

అమృత్ 2.0 స్థితిగతులు

న్యూఢిల్లీ, మార్చి 28: అటల్ మిషన్ ఫర్ రెజ్యువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్సఫర్మేషన్ -ఎఎంఆర్‌యుటి- అమృత్) కింద సార్వత్రిక నీటి సరఫరా కవరేజ్‌కింద 500 నగరాల నుంచి దేశంలోని అన్ని చట్టబద్ధమైన పట్టణాలకు విస్తరించాలన్న లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్ళేందుకు అమృత్ 2.0ను అక్టోబర్ 2021లో ఆర్థిక సంవత్సరం 2021-22 ద 2025-26 వరకు 5 ఏళ్ళ కాలానికి ప్రారంభించారు. ఇది 500 అమృత్ నగరాలలోని నగరాలను స్వీయావల ంబన ద నీటి భద్రత కలిగిన వాటిగా మల చేందుకు, మురుగునీరు ద కలుషిత జలాల నిర్వహణ చేయడంపై దృష్టిపెడుతుంది. అంతేకాకుండా ఆర్థిక స్థిరత్వం, పౌరుల జీవన సౌలభ్యం, నీటి రంగ సంస్కరణలపై దృష్టిపెట్టే సంస్కరణ అజెండాను మిషన్ కలిగి ఉంది.

నేటివరకూ, రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రభుత్వాలు సమర్పించిన రాష్ట్ర నీటి కార్యాచరణ ప్రణాళికల (ఎస్‌డబ్ల్యుఎపిఎస్)ను గృహ ద పట్టణ వ్యవహారాలు (ఎంఒహెచ్‌యుఎ) రూ. 1,29,636 కోట్ల వ్యయంతో (అమలు ద నిర్వహణ సహా) 6257 ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 48 లక్షల కొత్త పంపునీటి కనెక్షణ్లను, 33.42 లక్షల కొత్త మురికినీటి గొట్టాల అనుసం ధానాలను చేయాలని ప్రణాళికలు రూపొందించారు. అంతేకాకుండా, రోజుకు 8,435 మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి గల ప్లాంట్ సామర్థ్యాన్ని, 2,795 మురుగునీటి శుద్ధి ప్లాంట్ సామర్థ్యాన్ని జోడించాలని/ పెంచాలని ప్రతిపాదించారు. ఇవేకాక, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కింద అమృత్ సరోవర్‌ను వేగవంతం చేసేందుకు రూ.3,664 కోట్ల విలువైన 2,102 జలాశయాల పునరుద్ధరణ ప్రాజెక్టును కూడా ఎస్‌డబ్ల్యుఎపిఎస్ ద స్పెషల్ ట్రాంచె ఆఫ్ ఎస్‌డబ్ల్యుఎపిఎస్ ను ఆమోదించారు.

ఎంఒహెచ్‌యుఎ ఆమోదించిన 6,527 ప్రాజెక్టులలో, రూ.36,481 కోట్ల విలువైన 2,058 ప్రాజెక్టులకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను (డిపిఆర్)లను రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు ఆమోదించాయి. రూ. 19,157.55 కోట్ల విలువైన 1,025 ప్రాజెక్టులకు టెండర్లను ఆహ్వానిస్తూ నోటీసులను జారీ చేసి, రూ. 5,422.82 కోట్ల విలువైన 608 ప్రాజెక్టులకు సంబంధించిన పనులను ఇవ్వగా, రూ 102.99 కోట్ల విలువైన 29 ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగింది.

మొత్తం మిషన్ కాలానికి అమృత్ 2.0 కింద ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన ఎస్‌డబ్ల్యుఎపిలను ఆమోదించడం జరిగింది. కాగా, అమృత్ ద అమృత్ 2.0లను పోల్చడం ప్రస్తుత దశలో సాధ్యం కాని పని. అయితే, అమృత్ 2.0 పథకం ఉత్తమ కార్యాచరణలను, అధ్యయనాలను ద అమృత్ మిషన్ ఎదుర్కొన్న సవాళ్ళను చేర్చుకుంటూ ముందుకు సాగుతోంది.

అమృత్ కింద 2011 జనాభా లెక్కల ప్రకారం లక్ష లేదా అంతకంటే అధిక జనాభా ఉన్న అన్ని పట్ణ స్థానిక సంస్థలు (యుఎల్‌బి) సహా దేశంలోని అన్ని 60 శాతం పట్టణ జనాభా కలిగిన, అన్ని రాష్ట్రాల/ కేంద్రపాలిత ప్రాంతాల రాజధానులు, అన్ని హెరిటేజ్ సిటీ డెవలప్‌మెంట్ అండ్ ఆగ్మెంటేషన్ యోజన (హెచ్ ఆర్ ఐడిఎవై - హృదయ్ - వారసత్వ నగరాభివృద్ధి ద వృద్ధి ప్రణాళిక) నగరాలు, పర్వత రాష్ట్రాలు, ద్వీపాలు, పర్యాటక ప్రాంతాలలోని ప్రధాన నదుల అంచుల్లో ఉన్న నగరాలు సహా 500 నగరాలను ఎంపిక చేశారు. అమృత్ కింద, ప్రాజెక్టులను ఎంపిక చేయడానికి, వివరించడానికి, ప్రతిపాదించడానికి రాష్ట్రాలకు అధికారాన్ని ఇవ్వడం జరిగింది.,గృహ ద పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని ఉన్నత కమిటీ ఆమోదానంతరం అమృత్ మిషన్ విస్తృత చట్రంలో అమలు చేసేందుకు వాటికి సాధికారతను ఇవ్వడం జరిగింది. అన్ని అమృత్ నగరాలలో మిషన్‌ను తదనుగుణంగా అమలు చేస్తుండగా, అది మంచి పురోగతిని చూపుతోంది.

ఈ సమాచారాన్ని కేంద్ర గృహ ద పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ కౌశల్ కిషోర్ రాజ్యసభలో ఇచ్చిన లిఖిత సమాధానంలో వెల్లడించారు.

కోవిడ్-19 వ్యాక్సినేషన్ పురోగతిపై రాష్ట్రాలతో ప్రజారోగ్య సంసిద్ధతను సమీక్షించిన కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 28:కేసుల పెరుగుదల దృష్ట్యా కోవిడ్ 19 మహమ్మారి నిర్వహణ విస్తృత పరిధికి సంబంధించిన సంసిద్ధత స్థితిని సమీక్షించడానికి కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వీకే పాల్, ఆరోగ్య పరిశోధన శాఖ కార్యదర్శి డాక్టర్ రాజీవ్ బహల్ పాల్గొన్నారు.

కేంద్ర ఆరోగ్య కార్యదర్శి 2023 మార్చి 22 న జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నుండి గౌరవ ప్రధాన మంత్రి సందేశాన్ని ప్రస్తావించారు .కోవిడ్ 19 నిర్వహణకు అప్రమత్తంగా ఉండాలని ,సంసిద్ధతను నిర్ధారించాలని రాష్ట్రాలకు సూచించారు.

2023 మార్చి 25 న ఆరోగ్య పరిశోధన, ఆరోగ్య - కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్తంగా జారీ చేసిన అడ్వైజరీ లో పేర్కొన్న ప్రాధాన్యతలను అనుసరించాలని ఆయన రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలకు స్పష్టం చేశారు. ఆర్టీ-పీసీఆర్ అధిక నిష్పత్తితో పరీక్షలను పెంచాలని, పాజిటివ్ శాంపిల్స్ జీనోమ్ సీక్వెన్సింగ్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అన్నివేళలా కోవిడ్ సముచిత ప్రవర్తనను పాటించాలని కోరారు. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజలలో ముందుజాగ్రత్త మోతాదును పెంచాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

భారత్ లో పెరుగుతున్న కేసులతో సహా ప్రపంచ కోవిడ్ -19 పరిస్థితిని వివరిస్తూ ఈ సందర్భంగా సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు.2023 మార్చి 3తో ముగిసిన వారంలో 313 సగటు రోజువారీ కేసుల నుండి 2023 మార్చి 23 తో ముగిసిన వారంలో సగటు రోజువారీ కేసులు 966 కు పెరగడంతో భారతదేశంలో కోవిడ్ -19 కేసులు పెరుగుతున్నాయని రాష్ట్రాలు /కేంద్రపాలిత ప్రాంతాలకు వివరించారు. అదే సమయంలో వారం రోజుల పాజిటివిటీ 1.08 శాతానికి పెరిగింది.

2023 మార్చి 3తో ముగిసిన వారంలో 0.54 శాతంగా ఉన్న వీక్లీ పాజిటివిటీ 2023 మార్చి 24 నాటికి 4.58 శాతానికి పెరిగింది. గుజరాత్ లో 0.07 శాతం నుంచి 2.17 శాతానికి పెరిగింది.

కేరళలో వీక్లీ పాజిటివిటీ 1.47 శాతం నుంచి 4.51 శాతానికి పెరిగింది. కర్ణాటకలో వీక్లీ పాజిటివిటీ రేటు 1.65 శాతం నుంచి 3.05 శాతానికి, ఢిల్లీలో వీక్లీ పాజిటివిటీ 0.53 శాతం నుంచి 4.25 శాతానికి పెరిగింది. అదేవిధంగా హిమాచల్ ప్రదేశ్ వీక్లీ పాజిటివిటీ రేటు 1.92 శాతం నుంచి 7.48 శాతానికి పెరిగింది. రాజస్థాన్ లో 0.12 శాతం నుంచి 1.62 శాతానికి, తమిళనాడులో వీక్లీ పాజిటివిటీ 0.46 శాతం నుంచి 2.40 శాతానికి పెరిగింది.

22 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు సగటు రోజువారీ టిపిఎంను జాతీయ సగటు కంటే తక్కువగా నివేదిస్తున్నాయి. 2023 మార్చి 24తో ముగిసిన వారంలో భారతదేశంలోని 24 జిల్లాల్లో 10% కంటే ఎక్కువ వీక్లీ పాజిటివిటీ నమోదైందని, అదే సమయంలో 43 జిల్లాల్లో వీక్లీ పాజిటివిటీ 5-10% మధ్య నమోదైందని పేర్కొన్నారు.

ఆక్సిజన్ సిలిండర్లు, పిఎస్ఎ ప్లాంట్లు, వెంటిలేటర్లు, లాజిస్టిక్స్ ,మానవ వనరులతో సహా ఆసుపత్రి మౌలిక సదుపాయాల నిర్వహణ సంసిద్ధతను ధృవీకరించడానికి 2023 ఏప్రిల్ 10 , 11 తేదీలలో అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మాక్ డ్రిల్స్ చేపట్టాలని శ్రీ రాజేష్ భూషణ్ రాష్ట్రాలకు సూచించారు. 2023, డిసెంబర్ 27న నిర్వహించిన చివరి మాక్ డ్రిల్ స్థితిగతులను ఆయన తెలియజేశారు.

16,601 ప్రభుత్వ ఆస్పత్రులు, 5,338 ప్రైవేటు ఆస్పత్రులు కలిపి మొత్తం 21,939 చోట్ల ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా 94 శాతానికి పైగా పీఎస్ఏ ప్లాంట్లు, ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు పని చేస్తుండగా, 87 శాతానికి పైగా ఐసీయూ బెడ్లు, వెంటిలేటర్లు, ఓ2 బెడ్లు, ఐసోలేషన్ బెడ్లు పని చేసే స్థితి లో ఉన్నట్టు కనుగొన్నారు.

కొత్త కోవిడ్ వేరియంట్లతో సంబంధం లేకుండా, 'టెస్ట్-ట్రాక్-ట్రీట్-వ్యాక్సినేషన్ , కోవిడ్ సముచిత ప్రవర్తనకు కట్టుబడి ఉండటం' అనేది కోవిడ్ నిర్వహణకు నిర్దేశించిన వ్యూహంగా కొనసాగుతోందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి తెలిపారు. తద్వారా తగిన ప్రజారోగ్య చర్యలు చేపట్టేందుకు వీలవుతుందని తెలిపారు. రాష్ట్రాలలో తగినంత ప్రత్యేక పడకలు, ఆరోగ్య కార్యకర్తల లభ్యతను నిర్ధారించాలని, వ్యాధి ,వ్యాక్సినేషన్ గురించి ప్రజలలో అవగాహనను పెంచాలని ,కోవిడ్ ఇండియా పోర్టల్ లో కోవిడ్ -19 డేటాను క్రమం తప్పకుండా అప్డేట్ చేయాలని రాష్ట్రాలను కోరారు.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్ల వ్యాప్తి, వ్యాక్సిన్ ఇమ్యూనిటీ ఓ మోస్తరు స్థాయిలో ఉన్నందున అప్రమత్తత పెంచాల్సిన అవసరాన్ని డాక్టర్ వీకే పాల్ నొక్కి చెప్పారు. ఆర్టీపీసీఆర్ టెస్టులతో సహా సంసిద్ధతను పెంచాలని, ప్రజల్లో ప్రికాషన్ మోతాదు కవరేజీని పెంచాలని ఆయన రాష్ట్రాలను కోరారు.

లవరీక్షలను పెంచాలని, ముఖ్యంగా ఆర్టీ-పీసీఆర్ పరీక్షలను పెంచాలని, జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ రాజీవ్ బహల్ రాష్ట్రాలకు తెలిపారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పంపిన సలహాలను పాటించాలని, కమ్యూనిటీ అవగాహన పెంచాలని కోరారు. ఎక్కువ కేసులు నమోదవుతున్న రాష్ట్రాలు కొత్త కేసులు, తీవ్రమైన కేసుల క్లస్టర్లను పర్యవేక్షించాలని ఆయన కోరారు.

లకోవిడ్ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా, సవివరంగా చర్చించారు. గౌరవ ప్రధాని, కేంద్ర ఆరోగ్య మంత్రి అధ్యక్షతన సకాలంలో సమీక్షా సమావేశాలు, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచనలను రాష్ట్రాలు అభినందించాయి. కొవిడ్-19ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్రంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చాయి. తాము అప్రమత్తంగా ఉన్నామని, ప్రస్తుత పరిస్థితిని సమీక్షిస్తున్నామని తెలియజేశాయి.

2023 ఏప్రిల్ 10 - 11 తేదీల్లో ఆసుపత్రుల మౌలిక సదుపాయాల సంసిద్ధత కోసం మాక్ డ్రిల్ నిర్వహిస్తామని రాష్ట్రాలు హామీ ఇచ్చాయి.

ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఎఎస్ శ్రీ లవ్ అగర్వాల్, మంత్రిత్వ శాఖకు చెందిన ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ఎన్ హెచ్ ఎం మిషన్ డైరెక్టర్ ఈ సమీక్షలో పాల్గొన్నారు.

నా బలం బలగం ప్రజలే : ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్, మార్చి 28:ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో ఈ నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తున్నామని, ఎటు చూసినా బ్రహ్మాండమైన రోడ్లు, విద్య వైద్యంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్ లో 2కోట్ల 96లక్షల రూపాయల అభివృద్ధి పనులకు డివిజన్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మాజీ జెడ్పి చైర్మన్ సమ్మారావు,కార్పొరేటర్ సురేష్ జోషి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. నా బలం బలగం ప్రజలే అన్నారు. ఇక్కడ 1100 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందని, నిన్ననే మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటికి 10 అంతస్తులు పూర్తి అయ్యి డిసెంబర్ లోపు హాస్పిటల్ ని అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. నిరుపేదలైన పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయంతో నియోజకవర్గంలో 7 గురుకులాలు, 2 డిగ్రీ కలశాలలు తీసుకొచ్చి పెదబిడ్డలు ఉన్నత విద్యకు తోడ్పాటునందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను నాటి పాలకులు మరిచారని నేడు తాను ఎమ్మెల్యే అయ్యాక అన్నీ రోడ్లను గొప్పగా మార్చమన్నారు.

75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో 65 ఏండ్లు ఇతర పాలకులు పరిపాలించారని కేవలం 8 ఏండ్లు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచారన్నారు. ప్రతి డివిజన్ ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం నిధులను కేటాయించిందని, అభివృద్ధి చేసి అద్భుతంగా మారుస్తామన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ని అజంజాహి మిల్స్ గ్రౌండ్ లో సభ ఏర్పాటు చేసి అందులో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరామని, కొన్ని సమస్యల వల్ల ఆలస్యమైనా అజంజాహి మిల్స్ లో కలెక్టరేట్ సాధించామని అతి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. 75 కోట్లతో బస్ స్టేషన్, జిల్లా కేంద్రం, 5 కోట్లతో కార్మిక మహిళ భవనం, ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, మాంసాహారానికి ప్రత్యేక మార్కెట్లను ఏర్పాటు చేస్తున్నామని, తాను ఎమ్మెల్యే అవ్వకముందు పరిస్థితి తాను ఎమ్మెల్యే అయ్యాక జరిగిన అభివృద్ధిని ప్రజలే బేరీజు వేసుకోవాలని కోరారు. కరోనా ఆపత్కర పరిస్థితిల్లో 25వేల మందికి రేషన్ అందించామని, ఇప్పుడు కనిపించే కొందరు నాయకులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు ఎక్కడ పోయారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త బట్టలు వేసుకొని ప్రజలకు దర్శనమిస్తున్నారని ఎన్నికలవ్వగానే మళ్ళీ వారు కనిపించరని ఎమ్మెల్యే అన్నారు. కరోనా సమయంలో ఒక నాయకుడు కోళ్ల ఫారాల్లో పడుకుంటే మరొకరు ఫామ్ హౌస్ లో పడుకొని విలాసవంతగా గడిపి ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసారన్నారు అలాంటి నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు.

నేడు 13వ డివిజన్ లో 2 కోట్ల 96లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసామని కార్పొరేటర్ సురేష్ జోషి సారథ్యంలో డివిజన్ గొప్పగా అభివృద్ధి చేసుకుందామని జోషి ఎప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజల అవసరాలు తీర్చడంలో ముందుంటాడని ఎమ్మెల్యే అన్నారు. మాజీ జెడ్పి చేర్మెన్ సమ్మారావు మాట్లాడుతూ? ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అభివృద్ధికి నిధులు తేవడంలో ఘనుడని ఎమ్మెల్యే నరేందర్ కేటీఆర్ తో చర్చించి కలెక్టరేట్ సముదాయ ఏర్పాటుకు కృషి చేసిన తీరును స్వయంగా తాను చూశానని సమ్మారావు తెలిపారు. ప్రజల మనిషి నరేందర్ ను కాపాడుకోవాలని మళ్ళీ అద్భుతమైన మెజారిటీతో గెలిపించాల్సింగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఇచ్చిన షాక్‌కు జగన్‌కి 104 జ్వరం పట్టుకుంది

పుట్టపర్తి మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు ఇచ్చిన దెబ్బకు జగన్‌కి 104 జ్వరం పట్టుకుందని, ఇది టీడీపీ ఇచ్చిన షాక్ అని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో సోమవారం యువగళం పాదయాత్ర 52వ రోజు జనసంద్రం నడుమ సాగింది. గోరంట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నారా లోకేశ్ ప్రసంగించారు. వైసీపీలో అక్రమాలు, అన్యాయాలు, అవినీతి గురించి ఆ పార్టీ ఎమ్మెల్యేలే మాట్లాడుతున్నారంటే.. జగన్ అరాచకాలను అర్థం చేసుకోవచ్చని చెప్పారు. ఇక వైసీపీ దుకాణం బంద్ అవ్వడం ఖాయమని, పసుపు దెబ్బకు వైసీపీ రెండు వర్గాలుగా విడిపోయిందని అన్నారు. ఒకటి రాజారెడ్డి వర్గం, రెండోది అంబేద్కర్ వర్గం అని అన్నారు. రాజారెడ్డి వర్గానికి అధ్యక్షుడు జగన్ అయితే, అంబేద్కర్ వర్గానికి ఉండవల్లి శ్రీదేవి అధ్యక్షురాలని తెలిపారు.

అంబేద్కర్ గారి బలం పెరుగుతోందని, రాజారెడ్డి బలం తగ్గుతోందన్నారు. జగన్‌ది చెత్త పరిపాలన అని తాను అనడం లేదని, వైసీపీ ఎమ్మెల్యేలే అంటున్నారని పేర్కొన్నారు. బానిస సంకెళ్లు తెంచుకున్న డాక్టర్ సుధాకర్, అచ్చెన్నని చంపినట్లు తనను చంపాలని చూస్తున్నారని ఉండవల్లి శ్రీదేవి అంటున్నారంటే.. వైసీపీ ప్రభుత్వం తీరు ఎలా ఉందో తెలుస్తోందని అన్నారు. వైసీపీలో 40 నుంచి 60 ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారని లోకేశ్ తెలిపారు. వైసీపీలో ఎమ్మెల్యేలకు గౌరవమే లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు లోలోపల రగిలిపోతున్నారని అన్నారు.

ప్రతి నెల మొదటి తేదిన జీతాలు ఇప్పించండి

-ఎంఎల్సి శ్రీ నర్సిరెడ్డికి ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల వినతి పత్రం

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ , ఉద్యోగుల జీతాలు గత 3 నెలలు రావటం లేదని ప్రతి నెల మొదటి తేదిన జీతాలు ఇప్పించాలని ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎంఎల్సి శ్రీ నర్సిరెడ్డిని కలిసి విన్పి పత్రం సమర్పించారు.

ఉపాధ్యాయుల సంఘాల పోరాట కమిటీ(జూఖఅ) ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నేడు నిర్వహించిన ధర్నా జరుగుతున్న సభకు హాజరైన ఉపాధ్యాయ ఎంఎల్సి శ్రీ నర్సిరెడ్డి ని కలిసి ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ , ఉద్యోగుల జీతాలు గత 3 నెలలు రావటం లేదని మాకు ఇతర అన్ని రకాల సమస్యలతో సతమతమవుతున్నామని పేర్కొన్నారు.

మా సమస్యలకు పరిష్కారం చూపాలని వేడుకున్నారు.

ఈ ధర్నా కార్యక్రమం లో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగుల నాయకులు పాల్గొన్నారని నాయకులు టి. కేశవ్ కుమార్ తెలిపారు.

వీరితో పాటు ఎల్. నరేందర్, రాజేశ్వర్, సురేందర్, సాయిబాబా, శ్రీనివాస్ రావ్, రవితదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నంలో మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 28:మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం 2023 మార్చి 28,29 తేదీల్లో విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్) లో జరగనున్నది. సమావేశానికి జీ-20 సభ్యదేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థలకు చెందిన దాదాపు 63 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరవుతారు. అధ్యక్ష హోదాలో పూణే లో 2023 జనవరి నెలలో మౌలిక సదుపాయాల రంగంపై భారతదేశం నిర్వహించిన వర్కింగ్ గ్రూప్ మొదటి సమావేశంలో చర్చించిన అంశాలను మరోసారి 2వ సమావేశంలో ప్రతినిధులు చర్చిస్తారు.

మౌలిక సదుపాయాల రంగానికి అవసరమైన పెట్టుబడుల సమీకరణ, మౌలిక సదుపాయాలను ఒక ఆస్తిగా అభివృద్ధి చేయడం, నాణ్యమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం, మౌలిక సదుపాయాల రంగానికి పెట్టుబడులు ఆకర్షించడానికి వినూత్న విధానాలు రూపొందించడం లాంటి అంశాలు మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ సమావేశంలో చర్చకు వస్తాయి. మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ తీసుకున్న నిర్ణయాలను జీ-20 ఫైనాన్స్ ట్రాక్ పరిశీలించి మౌలిక సదుపాయాల రంగం అభివృద్ధికి అమలు చేయాల్సిన చర్యలు ఖరారు చేస్తుంది.

జీ-20 దేశాలకు భారతదేశం జీ-20 అధ్యక్ష హోదాలో 'ఒక ప్రపంచం, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్తు' నినాదంతో పని చేయాలని పిలుపు ఇచ్చింది. దీనికి అనుగుణంగా జీ-20 మౌలిక సదుపాయాల రంగానికి సంబంధించి కార్యక్రమం రూపొందింది. పట్టణ ప్రాంతాల్లో సుస్థిర సంపూర్ణ మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి అమలు చేయాల్సిన చర్యలను చర్చల ద్వారా రూపొందించాలన్న లక్ష్యంగా వర్కింగ్ గ్రూప్ సమావేశం జరుగుతుంది.

భారతదేశం అధ్యక్షతన మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసే అంశంపై వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం ప్రధానంగా దృష్టి సారిస్తుంది. 'రేపటి నగరాలకు ఆర్థిక వనరులు సమకూర్చడం: సమగ్ర, సంపూర్ణ, సుస్థిర అభివృద్ధి సాధించడం' అనే అంశానికి సమావేశంలో ప్రాధాన్యత ఇస్తారు. 2023 మౌలిక సదుపాయాల ప్రణాళికలో పొందుపరిచిన అంశాలు కూడా సమావేశంలో చర్చకు వస్తాయి.

రెండు రోజుల పాటు జరిగే సమావేశాల్లో పాల్గొనే ప్రతినిధులు అధికార సమావేశాల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తారు. విశాఖపట్నం వారసత్వం, ప్రకృతి అందాలు ప్రతినిధులు తెలుసుకోవడానికి వీలు కల్పించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మార్చి 27న ప్రతినిధుల కోసం విహార యాత్ర ఏర్పాటు చేశారు.

ప్రధాన సమావేశానికి సమాంతరంగా మౌలిక సదుపాయాల సంబంధిత అంశాలను చర్చించడానికి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. గ్లోబల్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ హబ్ సహకారంతో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. సమావేశానికి యుఎన్ డి ఫై, ఓఈసీడీ , ఐఎంఎఫ్, ఏబిడి, ఈబిఆర్డి లాంటి ప్రముఖ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు హాజరవుతారు.

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వం, ఆంధ్ర రుచులు ప్రతినిధులకు పరిచయం చేయడానికి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. విందు చేస్తూనే చర్చలు సాగించేలా రాత్రి విందు ఏర్పాటు చేస్తారు.

29వ తేదీన ప్రతినిధులు కోసం సముద్ర తీరంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తారు. దీనిలో ప్రతినిధులకు యోగ,ధ్యానం, సాత్విక ఆహారం పరిచయం చేస్తారు.

రెండు రోజుల సమావేశాలు ముగిసిన తర్వాత మార్చి 30న ప్రతినిధుల కోసం సామర్థ్య అభివృద్ధి వర్క్ షాప్ జరుగుతుంది. వర్క్ షాప్ లో కొరియా, సింగపూర్ దేశాలకు చెందిన నిపుణులు పట్టణ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అమలు చేయాల్సిన ఉత్తమ విధానాలపై ప్రసంగిస్తారు.

జీ-20 సమావేశాల నిర్వహణకు ముందు ప్రజల భాగస్వామ్యంతో స్థానిక యంత్రాంగం

పాఠశాలల్లో నమూనా జీ-20 నదస్సు, జీ-20 మారథాన్ నిర్వహించారు. 'నగరాల్లో ప్రైవేట్ ఆర్థిక వనరుల సమీకరణ' అనే అంశంపై ఆర్థిక వ్యవహారాల శాఖ, గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో మార్చి 22,23 తేదీల్లో రెండు రోజుల ప్రాంతీయ వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ లో మున్సిపల్ కమిషనర్లు,మేయర్లు, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, గోవా, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రెండు కేంద్రపాలిత ప్రాంతాలైన లక్షద్వీప్, పుదుచ్చేరి లకు చెందిన దాదాపు 70 ప్రతినిధులు హాజరయ్యారు. .

వినూత్న ఆలోచనలు , సమిష్టి కృషితో ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగేలా చూడాలన్న లక్ష్యంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ జీ-20 మౌలిక సదుపాయాల రంగం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది.

మహిళా ఆరోగ్య క్లినిక్ ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్

వరంగల్, మార్చి 28:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ జిల్లాలో మహిళా ఆరోగ్య క్లినిక్ ను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్ లో వరంగల్ కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేస్తూ మహిళలకు చేస్తున్న ఆరోగ్య సేవలపై తెలుసుకున్నారు. దీనిపై డాక్టర్ కె.వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మహిళా క్లినిక్ ద్వారా మహిళలకు అందిస్తున్న సేవలు గురించి వివరించి చెప్పడం జరిగినది. మ

అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం సందర్భంగా చెత్త రహిత నగరాల కోసం ర్యాలీ

న్యూఢిల్లీ, మార్చి 28:అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం 2023 ని ఘనంగా నిర్వహించడానికి కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. 'వ్యర్థాలను తగ్గించడం, నిర్వహించడానికి స్థిరమైన, పర్యావరణ అనుకూలమైన పద్ధతులు సాధించడం' ఇతివృత్తంతో కార్యక్రమాలు జరుగుతాయి. అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం సందర్భంగా మంత్రిత్వ శాఖ ఢిల్లీలో స్వచ్ఛోత్సవ్ ప్రదర్శన నిర్వహిస్తుంది. కార్యక్రమానికి కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి మరియు ఐక్యరాజ్యసమితి రెసిడెంట్ కో-ఆర్డినేటర్ శ్రీ షోంబి షార్ప్ హాజరయ్యే కార్యక్రమంలో దేశం వివిధ ప్రాంతాలకు 350 మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటారు. నగర మేయర్లు, కమిషనర్లు, మిషన్ డైరెక్టర్లు, వ్యాపార,సాంకేతిక నిపుణులు, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు నాయకత్వం వహిస్తున్న మహిళలు, యువకులు, సాంకేతిక సంస్థల ప్రతినిధులు, అభివృద్ధి భాగస్వాములు కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది.

కాగడాల ప్రదర్శన తో మహిళల నాయకత్వంలో అమలు జరిగే స్వచ్ఛోత్సవ్ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. దీనిలో భాగంగా 2023 మార్చి 29,30,31 తేదీల్లో వ్యర్థ రహిత నగరాల కోసం ప్రజల భాగస్వామ్యంతో ప్రదర్శనలు నిర్వహిస్తారు. ప్రదర్శన అనంతరం స్థానిక పట్టణ సంస్థ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాలు, బహిరంగ స్థలాలు, రైల్వే మార్గాలు, ప్రజా మరుగుదొడ్లను శుభ్రం చేసే కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమంలో పాల్గొనడానికి ఇప్పటికే 2000 కి పైగా నగరాలు సంసిద్ధత వ్యక్తం చేశాయి.

స్వచ్ఛోత్సవం - అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం:

స్వచ్ఛోత్సవం - అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం సందర్భంగా ప్రదర్శనలు నిర్వహించడం తో పాటు వ్యర్థ రహిత నగరాల అభివృద్ధికి అమలు చేయాల్సిన ఉత్తమ విధానాలు, వ్యర్థ రహిత నగరాల నిర్మాణంలో మహిళలు, యువత పాత్ర అంశాలపై చర్చలు జరుగుతాయి.

వ్యర్థ రహిత నగరాల అభివృద్ధిపై సంబంధిత నగర మేయర్ వ్యాపార, సాంకేతిక అంశాలపై చర్చలు జరుపుతారు.

న్యూక్లియర్ సేఫ్టీ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్, యూఎన్ఈపీ ఫెడరల్ మంత్రిత్వ శాఖ జీఐజెడ్ సహకారంతో కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

పారిశుధ్య అంశాలపై ప్రజల ఆలోచన విధానం, ప్రవర్తన మారేలా చూడాలన్న లక్ష్యంతో 2014 అక్టోబర్ 2వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి అమలు జరుగుతున్న కార్యక్రమాల్లో స్వచ్ఛ భారత్ మిషన్ అతి పెద్ద కార్యక్రమంగా గుర్తింపు పొందింది. స్వచ్ఛ భారత్ మిషన్ ను మరింత పటిష్టంగా అమలు చేయడానికి శాస్త్రీయ విధానంలో ఘన వ్యర్థాలను నిర్వహించి వ్యర్థరహిత నగరాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా రూపొందిన స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0 పథకాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2021 అక్టోబర్ ఒకటో తేదీన ప్రారంభించారు. పర్యావరణహిత జీవనశైలి (లైఫ్) విధానాన్ని శ్రీ నరేంద్ర మోదీ 2021 నవంబర్ 1న గ్లాస్గో లో జరిగిన కాప్ 26 సమావేశంలో ప్రతిపాదించారు. యూఎన్ఈపీ ప్రతిపాదించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఈ విధానం సహకరిస్తుంది. అర్థంలేని అవసరం లేని విధ్వంసానికి పాల్పడకుండా అవసరాల మేరకు ప్రణాళిక ప్రకారం సహజ వనరులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని భారతదేశం ప్రతిపాదించిన 'లైఫ్' విధానం సూచిస్తుంది.

మహిళల నాయకత్వంలో మూడు వారాల పాటు అమలు జరిగే స్వచ్ఛోత్సవం కార్యక్రమాన్ని శ్రీ హర్దీప్ సింగ్ పూరి 2023 మార్చి 8న ప్రారంభించారు. మహిళల నుంచి మహిళల నాయకత్వంలో పారిశుధ్య కార్యక్రమాలు అమలు జరగాలన్న లక్ష్యంతో స్వచ్ఛోత్సవం అమలు జరుగుతుంది. అన్ని రంగాలకు చెందిన మహిళలు కార్యక్రమంలో పాల్గొనేలా చూసి, మహిళల నాయకత్వంలో వ్యర్థ రహిత నగరాల నిర్మాణం జరిగే విధంగా స్వచ్ఛోత్సవం అమలు జరుగుతుంది.

మూడు వారాల పాటు అమలు జరిగిన స్వచ్ఛోత్సవం 2023 మార్చి 29న ముగుస్తుంది. 30 వ తేదీని అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవంగా పాటిస్తారు.

పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛత కోసం పనిచేస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలు లేదా మహిళా నేతృత్వంలోని సంస్థలను గుర్తించడానికి ఉమెన్ ఐకాన్స్ లీడింగ్ స్వచ్ఛత (విన్స్) అవార్డులు 2023 ప్రకటించారు. స్వచ్ఛత అంశంపై అవగాహన కల్పించడానికి మంత్రిత్వ శాఖ స్వచ్ఛత యాత్ర నిర్వహించింది. వ్యర్థాల నిర్వహణ ద్వారా పారిశ్రామికవేత్తలుగా మారిన స్వయం సహాయక బృంద సభ్యులు వివిధ రాష్ట్రాలలో వర్యటించి అనుభవాలు పంచుకున్నారు. యాత్రలో స్వచ్ఛ దూతలుగా తొలిసారిగా పాల్గొన్న స్వయం సహాయక బృంద సభ్యులు వ్యర్థాల నిర్వహణపై అమలు జరుగుతున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసి చర్చల ద్వారా వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకున్నారు.

డీఎస్ ఫ్యామిలీలో రాజకీయ రచ్చ

- డాక్టర్లు షాకింగ్ హెల్త్ బులెటిన్ విడుదల

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);డీఎస్ బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. రాజకీయాలకు, మీడియాకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండాలి' అని సిటీ న్యూరో న్యూరాలిజిస్ట్ చంద్రశేఖర్ రెడ్డి బులెటిన్‌లో తెలిపారు. డీఎస్ ఫ్యామిలీలో రాజకీయ రచ్చ జరుగుతుండగానే డాక్టర్లు హెల్త్ బులెటిన్ ఈ షాకింగ్ విషయాలు చెప్పడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన మొదలైంది. మరోవైపు డీఎస్ త్వరగా కోలుకోవాలని అభిమానులు, అనుచరులు కోరుకుంటున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన 24 గంటల వ్యవధిలోనే పార్టీకి డీఎస్ రాజీనామా చేసేశారు. తనకు ఆరోగ్యం సహకరించట్లేదని.. క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు రాజీనామా లేఖలో రాసుకొచ్చారు. డీఎస్ ఆరోగ్యంపై సతీమణి విజయలక్ష్మి కూడా ఆందోళన చెందుతున్నారు. 'ఇది రాజకీయాలు చేసే సమయం కాదు.. ఆయన్ను పార్టీలో చేర్చుకునే పద్ధతి కూడా ఇది కాదు. ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి, పక్షవాతం కూడా వచ్చింది. దయచేసి మీ రాజకీయాలకు ఆయన్ను వాడుకోవద్దు. మీరు నిన్న పెట్టిన ఒత్తిడికి ఆయనకు రాత్రి ఫిట్స్ కూడా వచ్చింది. కాంగ్రెస్ వాళ్లకు చేతులు జోడించి దండం పెడుతున్నా.. ఇంకోసారి ఇటువైపు రాకండి. ఈ వయసులో అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను ప్రశాంతంగా బతకనీయండి' అని కాంగ్రెస్ అధిష్ఠానానికి డీఎస్ సతీమణి లేఖ రాశారు.

పార్లమెంట్లో బిసి బిల్లు పెట్టక పోతే తిరుగుబాటు తప్పదు

- ఓయులో బిసి బిల్లు సాధన కోసం పార్లమెంట్ ముట్టడి పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ (ఓయు) మార్చ్ 28);పార్లమెంట్లో బిసి బిల్లు పెట్టాలని లేని ఎడల బిసి ల తిరుగుబాటు తప్పదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్క వెంకట్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఉస్మానియా యూనివర్సిటీ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బీసీల హక్కుల కోసం ఉమ్మడిగా పోరాడినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.దేశ జనాభాలో 56% బీసీలు ఉన్నారని కేంద్రం కులగలను చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయన్నారు కుల గణన చేయాలని 16 రాజకీయ పార్టీల మద్దతు పలికాయాన్ని బీసీలకు ప్రజాస్వామ్యబద్ధంగా విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో న్యాయం జరగలేదని ఆరోపించారు త్వరలో కులగలను చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి వేలాది మందితో జాతీయ బిసి సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు టైగర్ ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని తెలిపారు కేంద్రంపై బీసీలు తిరుగుబాటు తప్పదన్నారు జనాభా గణాలలో చేపట్టాలని విద్య ఉద్యోగులపై ఉన్న క్రిమిలేయర్ నిబంధన వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు;.ఈ కార్యక్రమంలో సైదులు సందీప్ మట్టిపల్లి మహేష్ ఉప్పల హరీష్ మట్టపల్లి లివిను గండికోట కరుణాకరు గణేషు శంకరు అజయ్ వినీలు తదితరులు పాల్గొన్నారు

రైళ్లపై రాళ్లు రువ్వితే 5 సంవత్సరాల వరకు జైలుశిక్ష

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రైళ్లపై రాళ్లు రువ్వడంవంటి ఘటనలు పెరుగుతుండటంతో భారతీయ రైల్వేకఠిన చర్యలకు ఉపక్రమించింది. ప్రయాణీకులకు గాయాలవడమేకాక రైల్వే ఆస్తులకు నష్టం కలుగుతుండటంతో కన్నెర్ర చేసింది. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని దక్షిణ మధ్య రైల్వేరైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ విజ్ఞప్తి చేసింది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్లపై రాళ్ల దాడి ఘటనలు ఆర్ పి ఎఫ్ చట్టం ప్రకారం శిక్షార్హమైనవి. ఇలాంటి ఘటనలకు పాల్పడే నేరస్థులపై రైల్వే చట్టంలోనిసెక్షన్ 153 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. అలాగే 5 సంవత్సరాల వరకు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుంది.దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రాళ్ల రువ్విన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇటీవలి కాలంలో కాజీపేట- ఖమ్మం, కాజీపేట- భోంగీర్, ఏలూరు- రాజమండ్రి వంటి సమస్యాత్మక విభాగాలలో వందే భారత్ రైళ్లను దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. జనవరి, 2023 నుండి రైళ్లపై రాళ్ల దాడి వంటి ఘటనలు 9 చోటుచేసుకున్నాయి. ఇటువంటి సంఘటనల వల్ల విలువైన ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లమేకాకుండా రైలు రీషెడ్యూల్‌కు దారితీశాయి. దీంతో ప్రయాణికులంతా అసౌకర్యానికి గురవుతున్నారు. రైలుపై రాళ్లు రువ్వడం తీవ్ర పరిణామాల వల్ల రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తలకు రాళ్లు తగలడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. ఇలా రాళ్లను విసరటం వల్ల రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులకు కొన్నిసార్లు ప్రాణాపాయం సంభవించే అవకాశం కూడా ఉంది .ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకునేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నిరంతరం శ్రమిస్తోంది. ఇప్పటివరకు ఆర్పీఎఫ్ పలు కేసులు నమోదు చేసి 39 మంది నేరస్తులను అరెస్టు చేసి జైలుకు పంపింది. ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్న దుండగులు, భారతీయ రైల్వేల సురక్షిత నిర్వహణకు హాని కలిగిస్తున్నారని గుర్తించడం చాలా ముఖ్యం. కొన్ని రాళ్ల దాడి ఘటనల్లో 6 నుంచి 17 ఏళ్ల మధ్య వయసున్న పిల్లలు కూడా ఉన్నరన్న సంగతి తల్లిదండ్రులు గ్రహించడం చాలా ముఖ్యం. పిల్లలను ఇలాంటి కార్యకలాపాల పాల్పడకుండా వారిని దూరంగా ఉంచడానికి వారికి తగిన సలహాలు, సూచనలు, అవగాహన, మార్గనిర్దేశం చేయడం సమాజంలోని ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పెద్దల బాధ్యత.రైళ్లపై రాళ్ళూ రువ్వడం వంటి ఘటనలు జరగకుండా, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అవగాహన ప్రచారాలు, ట్రాక్‌ల సమీపంలోని గ్రామాల సర్పంచ్‌లతో సమన్వయం చేయడంతో పాటు వారిని గ్రామ మిత్రులుగా చేయడం వంటి అనేక చర్యలను కూడా చేపడుతోంది. రాళ్లు రువ్వే ప్రమాద స్థలాలన్నింటిలో కూడా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందిని మోహరించారు. అలాంటి ఏదైనా సంఘటన జరిగినప్పుడు వారికి తెలియజేయవచ్చు. అటువంటి సంఘటనలను చూసిన వ్యక్తులు సమాచారాన్ని ఆర్ పి ఎఫ్ ద్వారా తక్షణ చర్య కోసం 139కి డయల్ చేయడం ద్వారా తెలియజేయాలని రైల్వే అధికారులు అభ్యర్థించారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ జాతీయ ఆస్తులకు నష్టం కలిగించే, ప్రయాణీకులకు తీవ్ర గాయాలు కలిగించే చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పెద్దలు తమ పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, వారి చిన్నపిల్లల చేష్టల కారణంగా కలిగే తీవ్రమైన పరిణామాల గురించి వారికి అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మా నాన్న ఏ పార్టీలో చేరినా.. నాకు రాజకీయంగా నష్టం లేదు

-ఆయనకు మానసిక ప్రశాంతత కావాలి

-సోనియాగాంధీ కుటుంబానికి 40, 45 ఏళ్లు సేవచేశారు.

-కనీసం ఆయన ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకోలేదు.

-స్వయంగా ఇంటికొచ్చి పార్టీలో చేర్చుకుంటే బావుండేది.

-2015లో కాంగ్రెస్ వాళ్ళే డీఎస్ పార్టీ నుంచి వెళ్ళగొట్టుకున్నారు..

-నిన్నటి ఎపిసోడ్ బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ వివరణ

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);నిన్నటి నుంచీ మా నాన్న ఎపిసోడ్ గురించి మాట్లాడటానికి మీ ముందుకొచ్చాను. గాంధీ భవన్‌కు వెళ్లి వచ్చారని మాత్రం నాకు తెలుసు. మా నాన్నగారికి ఆదివారం రాత్రి ఫిట్స్ వచ్చిన మాట వాస్తవం. ఇందుకు సంబంధించి వీడియో కూడా నా దగ్గర ఉంది. డాక్టర్స్‌కు ఆ వీడియో పంపితే.. వారు ప్రాథమిక చికిత్స ఎలా చేయాలనేదానిపై మాకు సూచనలు చేస్తారు. ఇందులో నాకెలాంటి సంబంధం లేనే లేదు. మా నాన్నే కాంగ్రెస్ వ్యక్తే.. గత ఐదేళ్ల నుంచి నేను వందల సార్లు ఈ విషయం చెప్పాను. మా నాన్న కట్టర్ కాంగ్రెస్.. నేను కట్టర్ బీజేపీ వాడినే. ఆయన ఎక్కడున్నా కాంగ్రెస్ వాడే. నిన్న ఫిట్స్ వచ్చాక మా అమ్మ ఇబ్బంది పడి ఉంటుంది. రెండో విషయం నాకు నచ్చనిది.. అమ్మకు కూడా నచ్చనిది ఒకటుంది. డీఎస్ లాంటి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకనేటప్పుడు.. ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది.. హైపర్ టెన్షన్ ఉంది.. డైలీ ఫిట్స్ వస్తున్నాయి. పెరాలిసిస్ కూడా ఉంది. ఆయన బాత్రూమ్‌కు కూడా సరిగ్గా పోలేని వ్యక్తిని.. గాంధీ భవన్‌కు తీసుకెళ్లి ఆయనెవరో మాణిక్‌రావ్ ఠాక్రే అంట కండువా కప్పారు. కాంగ్రెస్‌లో జాయిన్ చేసుకునేకి ఇది సరైన సమయం కాదు.. ఆయన 2018 నుంచి పార్టీలో చేరతానంటే.. మీరు తీసుకోలేదు.. ఎందుకు తీసుకోలేదో నాకు తెలియదు. సోనియాగాంధీ కుటుంబానికి 40, 45 ఏళ్లు సేవచేశారు. కనీసం ఆయన ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకోలేదు. స్వయంగా ఇంటికొచ్చి పార్టీలో చేర్చుకుంటే బావుండేది. 2015లో కాంగ్రెస్ వాళ్ళే డీఎస్ గారిని పార్టీ నుంచి వెళ్ళగొట్టుకున్నారు. మా నాన్న ఏ పార్టీలో చేరినా.. నాకు రాజకీయంగా నష్టం లేదు. కాంగ్రెస్‌లో చేరినా కమ్యూనిస్టు పార్టీలో చేరినా నాకెలాంటి ఇబ్బంది లేదు. కానీ ఈ సమయంలో ఆయన్ను పార్టీలో చేర్చుకుని మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదు' అని ధర్మపురి అర్వింద్ వీడియో రిలీజ్ చేశారు.

అగ్నిప్రమాదాల నివారణకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు

మెదక్, మార్చి 28: (నేటినిజం ప్రతినిధి);అగ్నిప్రమాదాల నివారణకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, దీనిని నివారించేందుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకుసాగాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అగ్ని ప్రమాదాల నివారణ, వేసవి దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల పై అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తూప్రాన్ , మనోహరాబాద్, చేగుంట, చిన్న శంకరంపేట్, శివ్వంపేట వంటి మండలాలలో పరిశ్రమలు అధికంగా ఉన్నాయని, మిగతా ప్రాంతాలలో కూడా ఉన్న చిన్న చిన్న పరిశ్రమలలో అగ్నిప్రమాదాలు జరగకుండా చెక్ లిస్ట్ ప్రకారం యాజమాన్యం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నరా లేదా పరిశీలించి, లేకపోతె నోటీసులు ఇచ్చి వారం రోజులలోగా ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించేలా తగు ఆదేశాలివ్వాలని అగ్నిమాపక అధికారికి సూచించారు. పరిశ్రమలలో సేఫ్టీ ప్రమాణాలు పరిశీలించుటకు, వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి సి.ఎస్.ఆర్. నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాకు ఇచ్చేలా ఏ .డి. మైన్స్, జిల్లా పరిశ్రమల అధికారి నేతృత్వంలో అగ్నిమాపక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పరిశ్రమల శాఖ అధికారులతో రెండు బృందాలను ఏర్పాటు చేశామని, ఆ బృందాలు పరిశ్రమల యాజమాన్యాలకు ముందస్తుగా సమాచారమిస్తూ అన్ని పరిశ్రమలను తనిఖీలు చేసి వారం రోజులలో నివేదిక అందించాలని సూచించారు.

జిల్లాలోని అని మునిసిపాలిటీలలో జనసమర్థం గల ఇరుకుగా ఉన్న గృహ సముదాయ ప్రాంతాలను, అపార్ట్మెంట్స్, దుకాణ సముదాయాలు, సినిమా హాళ్లు తదితర ప్రాంతాల జాబితాను రూపొందించి అగ్నిమాపక శాఖ సహకారంతో ఫైర్ సేఫ్టీ ఆడిట్ చేసి అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకున్నారా , గతంలో ఏవైనా ప్రమాదాలు జరిగాయా పరిశీలించాలని మునిసిపల్ కమిషనర్లకు సూచించారు. ఆపద సమయంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుండి వెళ్లే విధంగా మెట్ల భాగం క్లియర్ గా ఉండేలా చూడాలని, సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్ లో ఎలాంటి వాణిజ్య కార్యకలాపాలు జరగకుండా, విస్ఫోటనం కలిగించే వస్తువులు లేకుండా చూడాలని, దుకాణాల్లో పెట్రోల్, డీజల్ వంటివి స్టోరేజ్ లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.

బస్సు స్టాండ్, మార్కెట్ తదితర జన సమూహం అధికంగా గల ప్రాంతాలలో దాతల సహకారం తో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమిషనర్ల సూచించారు. పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, గ్రామాలలో వేసవిలో నీటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని, అవసరమైతే అత్యవసర సమయంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని అందించుటకు సన్నద్ధంగా ఉండాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.

ఖర్గే నివాసంలో విపక్ష ఎంపీలు సమావేశం

-ఖర్గే సమావేశానికి శివసేన ఉద్ధవ్ వర్గం డుమ్మా

-రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు పై భవిష్యత్ కార్యాచరణపై చర్చ

-నల్లదుస్తులతో నిరసనలు కొనసాగించాలని విపక్ష ఎంపీలు నిర్ణయం

న్యూఢిల్లీ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో విపక్ష ఎంపీలు సమావేశమయ్యారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. నల్లదుస్తులతో నిరసనలు కొనసాగించాలని విపక్ష ఎంపీలు నిర్ణయించారు. ఐక్య పోరు కొనసాగించాలని నిర్ణయించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు తృణమూల్ కాంగ్రెస్ , ఆర్జేడీ , జేడియూ , డీఎంకే , సీపీఐ , సీపీఎం, ఆప్, ఎన్సీపీ , నేషనల్ కాన్ఫరెన్స్, భారత్ రాష్ట్ర సమితి తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.

ఓ పక్క విపక్ష ఎంపీల సమావేశం జరుగుతుండగానే ప్రభుత్వ బంగళాను ఖాళీ చేయాలని) లోక్‌సభ హౌజింగ్ కమిటీరాహుల్ గాంధీకి నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 22లోగా ఆయన తన బంగళాను ఖాళీ చేయాల్సి ఉంటుందని నోటీసుల్లో పేర్కొన్నారు. ఖాళీ చేయడానికి ఆయనకున్న వ్యవధి 26 రోజులు మాత్రమే. 2014 నుంచి రాహుల్ ఢిల్లీ 12 తుగ్లక్ లేన్ లోని ప్రభుత్వ బంగ్లాలో ఉంటున్నారు.ఒక్క వ్యక్తి ప్రయోజనాలు కాపాడటం కోసం మోదీ 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నారంటూ ఖర్గే ట్వీట్ చేశారు. తప్పు చేసి ఉండకపోతే అదానీ విషయంలో జేపీసీ ఎందుకు వేయరని ఆయన ప్రశ్నించారు. తన నివాసంలో జరిగిన సమావేశానికి హాజరైన ఎంపీల ఫొటోలను జత చేశారు.విపక్ష పార్టీలన్నీ ఏకతాటిపై నిలుస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమావేశానంతరం వ్యాఖ్యానించారు.కాగా ఖర్గే ఇచ్చిన డిన్నర్ సమావేశానికి శివసేన ఉద్ధవ్ వర్గం డుమ్మా కొట్టింది. తమ వర్గం నేతలెవరూ ఖర్గే డిన్నర్ సమావేశానికి వెళ్లరని శివసేన ఉద్ధవ్ వర్గం ఎంపీ సంజయ్ రౌత్ముందే వెల్లడించారు. రాహుల్ అనవసరంగా సావర్కర్ పేరును వివాదంలోకి లాగుతున్నారని రౌత్ చెప్పారు. తమకు సావర్కర్, ఛత్రపతి శివాజీ స్ఫూర్తి అని స్పష్టం చేశారు. రాహుల్ ప్రకటన తప్పని రౌత్ తేల్చి చెప్పారు.అంతకు ముందు మోదీ ఇంటి పేరుకలవారందరూ దొంగలే అంటూ వ్యాఖ్యానించి రెండేళ్ల జైలుశిక్ష పొందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడింది. దీనికి సంబంధించి లోక్‌సభ సెక్రటేరియట్ నుంచి సర్క్యులర్ జారీ అయింది. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 8(3) ప్రకారం ఆయనపై అనర్హత పడింది. సూరత్ కోర్ట్ తీర్పు ప్రకారం లోక్‌సభ సెక్రటేరియట్ ఆయనపై వెంటనే చర్యలకు దిగింది. " కేరళలోని వయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్ గాంధీని సూరత్ కోర్ట్ ఆఫ్ చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ దోషిగా తేల్చడంతో లోక్‌సభ సభ్యత్వం నుంచి అనర్హత వేటు పడింది. దోషిగా తేలిన 23 మార్చి 2023 నుంచి నుంచి అనర్హత వర్తిస్తుంది. భారత రాజ్యాంగం ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 8లోని ఆర్టికల్ 102(1)(వ) ప్రకారం నిర్ణయం తీసుకున్నాం'' అని పేర్కొంటూ లోక్‌సభ సెక్రటరీయేట్ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ సర్క్యూలర్ జారీ చేశారు. ఈ కేసులో సూరత్ కోర్ట్ ప్రస్తుతానికి కోర్టు 30 రోజుల బెయిల్ ఇచ్చినా తర్వాత ఆయనకు న్యాయపరమైన చిక్కులు ఎదురుకాబోతున్నాయి. పై కోర్టులు కనుక సూరత్ కోర్ట్ తీర్పును కొట్టేయకపోతే రాహుల్ ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయలేరు. అయితే సూరత్ కోర్ట్ తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.

రాష్ట్రం వచ్చాకే తెలంగాణలో ప్రగతి పరుగులు- మంత్రి ఎర్రబెల్లి..

వరంగల్, మార్చి 28: ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాకే తెలంగాణలో ప్రగతి పరుగులు పెడుతుందని, సీఎం కెసిఆర్ మార్గనిర్దేశం తో దేశంలో అగ్రగామిగా తెలంగాణ నిలిచిందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వినూత్న పథకాలతో విశిష్ట ప్రగతి ని సాధించి రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని ఆయన అన్నారు. పాలకుర్తి నియోజక వర్గంలోని జీ కే తండాలో జరిగిన బి అర్ ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అతిథిగా పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజక వర్గం తొర్రూరు మండలంలోని తిమ్మాపురం ఖానాపురం కంఠాయపల్లి మడిపల్లె, జీకే తండా గ్రామాల కు కలిపి జీకే తండాలో, మడిపల్లి, కంటాయ పాలెం, సోమారపు కుంట తండా గ్రామాలను కలిపి మడిపల్లి లో నిర్వహించిన బి అర్ ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన0లో ఆయా గ్రామాల బి అర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేంద్రపు కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం..తగ్గేదే లే : బోయినపల్లి వినోద్‌కుమార్

కరీంనగర్, మార్చి 28: కేంద్రం బీఆర్ఎస్ నాయకులపై పెడుతున్న కుట్రపూరిత కేసులు ధైర్యంగా ఎ

జన్మదిన వేడుకలలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్

ఖమ్మం,మార్చి 28:(నేటినిజం ప్రతినిధి): భద్రాచలం పట్టణానికి చెందిన బొల్లి వెంకట రాజు సుజాతల మనవడు ఆర్యాన్స్ మొదటిపుట్టినరోజు వేడుకలు గోదావరిఇన్ ఫంక్షన్ హాల్ భద్రాచలంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా చిరంజీవిగా ఉండాలని మల్లిబాబుతో పాటు పాల్గొన్న పెద్దలు నిండు మనసుతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దంపతులు చరణ్ రాజు-రమ్యశ్రీ, వల్లపు యాకయ్య, కోదాడ శ్రీను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యాదవ సంఘం నాయకులు పుట్ట ఉపేందర్ యాదవ్, చింతల వెంకయ్య, వెంకటేశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లాలో మంత్రి మల్లారెడ్డి కి నిరసన సెగ

-రసాభాసగా మారిన పట్టాల పంపిణీ సభ

-పట్టాలు రాలేవంటూ కొందరు ఆందోళన..మద్దతుపలికిన బిజెపి

-బీజేపీ నేతల అరెస్ట్

మేడ్చల్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: జిల్లాలో మంత్రి మల్లారెడ్డి కి నిరసన సెగ తగిలింది. మేడిపల్లి మండలం ఫిర్జాదిగూడలో జీవో నెంబర్ 58 లబ్ధిదారులకు పట్టాల పంపిణీ సభ రసాభాసగా మారింది. కొంతమందికే పట్టాలు రావడంతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జీవో నెంబర్ 58 లబ్ధిదారులకు మంత్రి మల్లారెడ్డి నేతృత్వంలో పట్టాలపంపణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఆందోళనకు దిగారు. దీనిపై మంత్రి మల్లారెడ్డిని నిలదీయడంతో పట్టాలపంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఆ ప్రాంతంలో కొద్ది సేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. అయితే పట్టాలు రాని వారికి మద్దతుగా బీజేపీ నేతలు

మిగిలిన వారు మంత్రిని నిలదీశారు. ఈ సందర్భంగా మంత్రి వినతిపత్రం అందించేందుకు వచ్చిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో పట్టాల పంపిణీ కార్యక్రమం కాస్తా తీవ్ర ఉద్రిక్తంగా మారింది.ఫిర్జాదిగూడ, బోడుప్పల్ బోడుప్పల్‌లోని బండి గార్డెన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు కార్పొరేషన్ పరిధిలోని లబ్ధిదారులందరికీ మంత్రి పట్టాల పంపిణీ చేశారు. అయితే పట్టాలు పంపిణీ చేస్తుండగా.. తమకు పట్టాలు రాలేవంటూ కొందరు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు బీజేపీ నేతలను అడ్డుకుని అరెస్ట్ చేశారు. రెండు కార్పొరేషన్ పరిధిలో అనేక మంది పట్టాల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి. తమకు కూడా పట్టాలు ఇప్పించాలని కోరుతున్నారు.

బ్రహ్మోత్సవాల్లో వేడుకగా శ్రీ కోదండరాముడి చక్రస్నానం

తిరుపతి, మార్చి 28:తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజు మంగళవారం కపిలతీర్థంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ముందుగా శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు పల్లకిలో కపిలతీర్థానికి తీసుకురాగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయ మండపంలో స్నపనతిరుమంజనాన్ని నిర్వహించారు.

అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణ నడుమ చక్రస్నానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అక్కడినుండి స్వామివారు శ్రీ గోవిందరాజస్వామి ఉన్నత పాఠశాలలోని పీ.ఆర్ తోటకు తీసుకొచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అక్కడినుంచి బయలు దేరి తీర్థకట్ట వీధి, కోటకొమ్మల వీధి, కొత్తవీధి మీదుగా శ్రీ కోదండరామాలయానికి చేరుకుంటారని వివరించారు.

రాత్రి 8-30 గంటల నుంచి 9.30 గంటల వరకు ధ్వజారోహణంతో శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయని టీటీడీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో మోహన్, కంకణభట్టర్ ఆనందకుమార దీక్షితులు, సూపరింటెండెంట్ రమేశ్ కుమార్,భక్తులు పాల్గొన్నారు.

మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం:కలెక్టర్

ఖమ్మం,మార్చి 28: (నేటినిజం ప్రతినిధి): మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ వి.వి. గౌతమ్ అన్నారు.మంగళవారం కలెక్టర్ రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య మహిళ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులు చేయడమే ఆరోగ్య మహిళ కేంద్రాల లక్ష్యమని అన్నారు.మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళా కేంద్రాలు దోహదపడతాయని ఆయన తెలిపారు.

మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా100ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిందని, ఇందులో భాగంగా జిల్లాలో 6 ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని కలెక్టర్ అన్నారు.ఇట్టి కేంద్రాలు ఖమ్మం రూరల్ మండలం ఎంవి పాలెం, వైరా, బోనకల్, కామేపల్లి, కల్లూరు మండలం చెన్నూరు లలో ఏర్పాటుచేసామన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణ పట్ల విస్తృత ప్రచారం నిర్వహించి, మహిళలందరికీ వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చిన మహిళలతో కలెక్టర్ ఇంట్రాక్ట్ అవుతూ, మహిళలకు ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు.ఆలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.ప్రాథమిక దయాగ్నస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్ లు, పి.ఐ.డి., పిసిఓఎస్.,కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మెనోపాజ్ మేనేజ్మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు అంశాలు ఆరోగ్య కేంద్రంలో పరీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు.మహిళల్లో ఉన్న పోషకాహార లోపం నివారణ కోసం క్లినిక్ లో అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన అన్నారు.క్లినిక్ కు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్ లో పకడ్బందీగా నవోదు చేయాలని ఆయన తెలిపారు.అవసరమైన వైద్య చికిత్సల కోసం రిఫరల్ చేసిన కేసులను ఆశా కార్యకర్తల ద్వారా ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి.మాలతి, వైద్యాధికారి డా.సంధ్యారాణి, రఘునాథపాలెం ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ నర్సింహారావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో శరవేగంగా అభివృద్ధి పనులు.. మారుతున్న రూపు రేఖలు

కరీంనగర్, మార్చి 28: (నేటినిజం ప్రతినిధి): చెన్నూరు నియోజకవర్గం.. ఒకప్పుడు అభివృద్ధికి ఆమడదూరం.. కనీస సౌకర్యాలు లేక అల్లాడిన జనం.. ఓట్ల సమయంలో తప్ప ప్రజల బాగోగులు చూడని పాలకులు.. కానీ అది నాటిమాట.. ప్రస్తుతం చెన్నూరు ఆదర్శ నియోజకవర్గం.. వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు.. అందుబాటులోకి మౌలిక సదుపాయాలు.. నిత్యం ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్న నాయకుడు.. 2014 ముందు అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండేది.. ఎమ్మెల్యేగా బాల్క సుమన్ గెలుపొందడమే తరువాయి చెన్నూరు అభివృద్ధి పై దృష్టి సారించారు.. ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తో ఉన్న సాన్నిత్యం నియోజకవర్గ ప్రజలకు అదృష్టంగా మారింది..

50 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలో చేసి చూపాడు చెన్నూరు శాసనసభ్యులు బాల్క సుమన్.. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి మంజూరు కానన్ని నిధులు చెన్నూరు నియోజకవర్గానికి తెచ్చి సఫలీకృతమయ్యారు. నిధులు తేవడమే కాదు అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించారు.. ఈనెల 15న ఒకేరోజు 210 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఆర్థిక మంత్రి హరీష్ రావుతో చేయించడంతో నియోజకవర్గం తీరు మారింది అనేందుకు నిదర్శనం. నాణ్యమైన రోడ్లు, మంచినీటి వసతులు, అంతరాయం లేని విద్యుత్ సరఫరా, ఆర్‌ఓబీలు, వంతెనలు, పార్కులు, మినీ ట్యాంక్ బండ్ లు, విజ్ఞాన కేంద్రాలు, మహిళా భవనాలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు నాటికి నేటికి ఎంత తేడా అని మురిసిపోతున్నారు. 2014 ముందు పరిస్థితికి ప్రస్తుత పరిస్థితికి తేడాను గుర్తు చేసుకుంటున్నారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న బాల్క సుమన్ కు నీరాజనాలు పలుకుతున్నారు.

అమరావతి కేసుపై విచారణ జులై 11కు వాయిదా..

న్యూఢిల్లీ, మార్చి 28:3 రాజధానుల వ్యవహారంపై సుప్రీంకోర్టులో అటు అమరావతి రైతులు, ఇటు రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జులై 11కు వాయిదా పడింది. ఇంకా ముందే విచారణ చేపట్టి తీర్పునివ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్నతో కూడిన ధర్మాసనం విచారణ జరపాల్సిన కేసుల జాబితాలో మంగళవారం అమరావతి కేసుకు ఉంది. వరుస క్రమంలో 10వ స్థానంలో ఉన్నప్పటికీ, విచారణకు వచ్చేసరికి సాయత్రం గం. 4.00 దాటింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపు న్యాయవాదులు తమ కేసు విచారణ చేపట్టాలని ధర్మాసనాన్ని కోరగా.. కోర్టు పద్ధతులు పాటించాలని, వరుస క్రమంలో కేసు విచారణ చేపడతామని న్యాయమూర్తులు నున్నితంగా వారించారు.

ప్రపంచంలోనే అత్యంత అవినీతిపరుడు మోడీ - మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్, మార్చి 28:దేశంలోనే అతి పెద్ద దొంగ ప్రధాని నరేంద్ర మోడీ అని, ప్రపంచంలోనే అత్యంత అవినీతి పరుడని రాష్ట్ర రోడ్లు భవనాలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖామంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఘాటైన విమర్శ చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో మంగళవారం పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి అనే వ్యక్తి మంత్రి కేటీఆర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడు. ప్రతి దానిపై అబద్ధాలు ఆడుతూ బురద జల్లుతున్నారు. బండి సంజయ్, అరవింద్ ఎమ్మెల్సీ కవిత పై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారు. కవితకు సంబంధం లేని కేసులో ఇరికించి ఆమెను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. దేశంలో అసలు దొంగ ప్రధాని నరేంద్ర మోడీ. దేశంలో బడా కంపెనీలు లోన్లు తీసుకుంటాయి. అలా తీదుకున్న వారి రూ. 12 లక్షల కోట్లు మాఫీ చేశాడు మోడీ. కేసీఆర్ ఎందుకు మాఫీ చేశావని అడిగితే కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ఫ్రెండ్ ఆదాని, ఒకప్పుడు అతని ఆస్తి రూ. 50 వేల కోట్లు. ఇప్పుడు రూ. 12 లక్షల కోట్లు. ఎల్ ఐ సి కి రూ.60 వేల కోట్లు నష్టం వచ్చినీది. ఈ డబ్బులు మోడీ అదాని కంపెనీలో పెట్టాడు. ఎల్ ఐ సి, బ్యాంకు నష్టపోతే ప్రజలు నష్టపోయినట్లే?. ఇది అన్యాయాన్ని కేసీఆర్ అడిగితే కవితపై కేసుల్లో ఇరికిస్తున్నారు. రూ. లక్ష 50 వేల కోట్లు కాజేసిన అదానిపై చర్యలు తీసుకోరేందుకు అని ప్రశ్నించారు మంత్రి ప్రశాంత్ రెడ్డి. పేపర్ లీక్ విషయంలో అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు మంత్రి వేముల. నరేంద్ర మోడీ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని అన్నారు.

''నరేంద్ర మోడీ పాలనలో రూపాయి విలువ పతనమైంది. సిలిండర్ ధర రూ. 400 నుంచి రూ.1200 పెరిగింది. పప్పు, అప్పుల

ధరలు పెరిగిపోయాయి. డీజిల్ ధర రూ. 40 నుంచి రూ. 100 అయ్యింది. దీంతో ట్రాన్స్ పోర్ట్ ధర పెరిగి నిత్యావసర సరుకుల మీద ప్రభావం చూపుతోంది. సామాన్యుల మీద ధరలు పెరగడం పెను భారంగా మారింది. దీనంతటికి కారణం ప్రధాని మోడీ. తెలంగాణలో ఓ వైపు కేసీఆర్ పేద ప్రజల సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే?. నరేంద్ర మోడీ ధరలు పెంచి సామాన్యులను లూటీ చేస్తున్నారని అన్నారు మంత్రి. ప్రపంచంలో అత్యంత అవినీతి పరుడు నరేంద్ర మోడీ. బడా బాబుల కంపెనీలకు రుణాలు మాఫీ చేసి పేదల డబ్బులు కాచుకుంటున్నారు. ఆ డబ్బులతో ఎమ్మెల్యేలను కొంటున్నారు.

అలా తెలంగాణలో 4 గురు ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేసి దొరికి పోయారు. వాళ్ళ అవినీతి గురించి మాట్లాడితే?. కేసులు పెడుతున్నారు. రాహుల్ గాంధీ మీద అనవసరంగా? కేసులు పెట్టారు. లలిత్ మోడీ, నీరవ్ మోడీ ఇలా 6 గురు మోడీలు డబ్బులు కాజేసి విదేశాల్లో తలదాచుకున్నారు. రాహుల్ గాంధీ అన్న మాట ఏంటంటే మోడీ పేరుతో ఉన్న గుజరాత్ కు చెందిన 6 గురు అని అంటేనే ఆయన్ను ఎంపీ గా డిస్ క్వాలిఫై చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఇలాంటి సంఘటన జరగలేదు. ఎమర్జెన్సీ కంటే చాలా అన్యాయం జరుగుతోంది. దర్యాప్తు సంస్థలు వాళ్ళ గుప్పిట్లో ఉన్నాయి. బాల్కొండ నియోజక వర్గ ప్రజల ఆశిష్షులతోనే ఇవాళ నేను ఇలా ఉన్నాను. కేసీఆర్ తో నాకున్న సాన్నిహిత్యం వల్ల ఆయన దయతో బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి చేసుకోగలుగుతున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గ్రామాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతోంది. డోన్ పాల్ అనే గ్రామంలో 300 ఇల్లు ఉంటే 316 మందికి పెన్షన్లు, రైతు బంధు కింద 375 మందికి రైతు బంధు ఇలా ఏ చిన్న గ్రామాన్ని వదలకుండా కేసీఆర్ సంక్షేమ పథకాలు జరుగుతున్నాయి. ప్రజలు అండగా ఉండాలని అడిగే హక్కు కేసీఆర్ కు అక్కడికే ఉంది'' అని ప్రశాంత్ అన్నారు..

"అభివృద్ధి చూసి ఓర్వలేక ఎంపీ అరవింద్ లేనిపోని మాటలు మాట్లాడుతున్నారు . నీ ఇంట్లోనే రెండు పార్టీలు ఉన్నాయి. పెద్ద కొడుకు, చిన్న కొడుకు రాజకీయాలు అనారోగ్యంగా ఉన్న తండ్రిని ఇబ్బంది పెడుతున్నారు. డీఎస్ కాంగ్రెస్ లో చేరలేదని భార్య ఒక వైపు లేఖ రాసింది. కాంగ్రెస్ లో చేరాదని పెద్ద కొడుకు, చేరలేదని చిన్న కొడుకు. 5 రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని బాండు పేపర్ రాసిచ్చి 5 ఏళ్ల వుతున్నా?. పసుపు బోర్డు లేదు. బాండు పేపర్ విలువను కూడా తగ్గించాడు అరవింద్. ఎంపీగా అరవింద్ జిల్లాకు ఏం చేశాడు అని అడిగితే?. సమాధానం చెప్పకుండా బూతులు తిడుతున్నాడు. ఎంపీ అరవింద్ వల్ల ఇంట్లో తల్లి దండ్రులకు మనశ్శాంతి లేదు. పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి లేద"ని అన్నారు మంత్రి వేముల. .

ఆత్మీయ సమ్మేళనంలో మహిళల ఆనంద బాష్పయాలు

మంత్రి వేముల పాల్గొన్న మహిళా సమ్మేళనంలో మోర్తాడ్ మండలంలోని 10 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కొందరు మహిళలు మాట్లాడుతూ తమ గ్రామంలో జరిగిన అభివృద్ధి బాగుందని తమకు సంక్షేమ పథకాలు సంతోషాన్నిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

9 ఏండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ - స్పీకర్ పోచారం

నిజామాబాద్, మార్చి 28:తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కేవలం 9 సంవత్సరాల కాలంలో కెసిఆర్ నేతృత్వంలో, సంక్షేమ రంగాలలో దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ఆదర్శంగా నిలిచిందని శాసన సభావతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ డివిజన్లోని ఇబ్రహీంపేట్ గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణతోపాటు 29 రాష్ట్రాలు ఉన్న ఆ రాష్ట్రాలలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో లేవని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో సాధించుకున్న తెలంగాణ ఎలా అభివృద్ధి చేయాలో గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి పెరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల అవసరాలను బట్టి సంక్షేమ పథకాలు ఎన్నికల మేనిఫెస్టోలో లేని సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు అన్ని విధాల ఆదుకుంటున్నారని ఆయన అన్నారు . ఇల్లు లేని పేదలకు సొంతం నివాసం ఉండాలని మంచి ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి 100 శాతం సబ్సిడీతో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందిస్తున్నారని ఆయన అన్నారు.

గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సొంత ఇంటి నిర్మాణం కోసం అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 400 రూపాయలు, మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1000 రూపాయలు, నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 6000 రూపాయలు రూపాయలు, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నలభై వేల రూపాయలు, వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 70 వేల రూపాయలు లబ్ధిదారులకు ఇచ్చేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమంలో ప్రతి పల్లెలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని అధికారం వచ్చిన తర్వాత ఏ సమయంలో ప్రజలకు ఏం లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం డబల్ బెడ్ రూమ్ ఐదులక్షల నాలుగు రూపాయలు నగదు చెల్లిస్తున్నారని అవి లబ్ధిదారులు తిరిగి చెల్లించకుండా పూర్తి ఉచితంగానే అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి దేనని ఆయన అన్నారు.

గతంలో 70000 రూపాయలలో సగం మాఫీ సగం బాకీ అన్నట్లుగా గత ప్రభుత్వాలు లబ్ధిదారులకు చెల్లించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మొత్తం రూపాయలు ఐదు లక్షల నాలుగు రూపాయలు ఉచితంగానే 100 శాతం సబ్సిడీపై లబ్ధిదారులకు అందించామని, రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో బాన్స్వాడ నియోజకవర్గానికి 11వేల ఇండ్లు మంజూరయ్యాయి ఇప్పటికే 7000 నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలు

కూడా అయినయని ఆయన అన్నారు. ఇందులో 3000 కాంట్రాక్టర్ల ద్వారా కట్టిస్తే మిగతా 8 వేలఇండ్లను లబ్ధిదారులు కట్టుకున్నారని ఆయన అన్నారు. ఇలా సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, తెలంగాణ రాష్ట్రంలో 13 లక్షల మందికి బాన్సువాడ నియోజకవర్గం లో 13,500 మంది యువతులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా నగదు సహాయం అందించామని ఆయన అన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి నగదు సాయం చేయడం కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే మాత్రమే ఉన్నదని ఆయన అన్నారు. రైతులకు రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం ఇస్తూ, ఇప్పటివరకు రాష్ట్రంలో 68 వేల కోట్లు రైతులకు అందించామని, రైతు బీమా ద్వారా చనిపోయిన రైతుకు కుటుంబానికి 5 లక్షలు ఇస్తున్నామని ఆయన అన్నారు. దేశంలో అత్యధికంగా 46 లక్షల మంది పేదలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రం కంటే పెద్ద రాష్ట్రాలు అయినా గుజరాత్ లో కేవలం 12. 40 లక్షల మందికి, మహారాష్ట్రలో 31.50 లక్షల మందికి పెన్షన్లు ఆ ప్రభుత్వాలు అందిస్తున్నాయని ఆయన అన్నారు. ఆసరా పేషన్లో కోసం నెలకు 1. 250 కోట్లు చొప్పున ఏడాదికి 15. 000 కోట్లను తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఇస్తున్న పెన్షన్ రూపాయలు 2016 మరియు వికలాంగులకు ఇస్తున్న పెన్షన్లు 3016 రూపాయలు దేశంలోనే అత్యధికం, పక్కనున్న మహారాష్ట్ర కర్ణాటకలో మనకంటే తక్కువ పెన్షన్లు లబ్ధిదారులకు ఇస్తున్నారని, పెన్షన్లు రానివారు ఎవరు దిగులు చందవద్దని త్వరలోనే అరవైన వారందరికీ పెన్షన్లు మంచిరవుతాయని త్వరలోనే మూడు లక్షల రూపాయల పథకం వస్తుందని అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి అంగన్వాడి కేంద్రాల్లో పోస్టు ఆహారం అందిస్తున్నామని, గర్భిణులకు మరింత బలవర్ధకం కోసం నూతనంగా కేసీఆర్ న్యూట్రిషన్ కి అందిస్తున్నామని డెలివరీ అయిన తర్వాత కెసిఆర్ కి ఇస్తున్నామని ఆయన వివరించారు. తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించిన ప్రోత్సహించినందుకు బాన్సువాడ మాతా శిశు ఆసుపత్రికి భారతదేశంలోని జాతీయ అవార్డు వచ్చిందని, ఈ అవార్డు పొందిన దేశంలోని ఏకైక ప్రభుత్వం ఆస్పత్రి మన బాన్సువాడ ఆసుపత్రి కావడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని ఆయన అన్నారు.

ఇబ్రహీంపేట్ గ్రామంలో ఆంజనేయ స్వామి మందిరం కోసం 24 లక్షల మంజూరైన మందిరానికి భూమి పూజ, ముదిరాజ్ సంగం కమ్యూనిటీ భవనం 20 లక్షలు భవన ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా బోయ సంఘం ప్రహరీ గోడకు పది లక్షలు, ముదిరాజ్ సంఘ భవనానికి 20 లక్షలు, మైనార్టీ స్మశాన వాటిక ప్రవార్రిగూడ 17 లక్షలు, గ్రామపంచాయతీ కాంపౌండ్ వాల్ 12 లక్షలు, మన ఊరు మనబడి ప్రారంభోత్సవం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 11 లక్షల 80 వేల భవనానికి ప్రారంభోత్సవం ఈ కార్యక్రమాలు శంకుస్థాపనలు భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఆర్డిఓ రాజా గౌడ్, బాన్సువాడ ఎంపీపీ దొడ్ల నీరజ వెంకటరామిరెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రైతు సమన్వయ సమితి అంజిరెడ్డి,

సిసిరోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఖమ్మం,మార్చి 28:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని 25వ డివిజన్ అమ్మ భవాని గుడి రోడ్ నందు సుడా నిధులు రూ.8 లక్షల రూపాయలతో 25,26 జాయింట్ డివిజన్ నందు సుడా నిధులు రూ.32 లక్షల రూపాయలతో,14వ డివిజన్ కొత్తగూడెం బొడ్రాయి సెంటర్ నందు మున్సిపల్ సాధారణ నిధులు రూ.12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, సిసి డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా వైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గొల్ల చంద్రకళ వెంకట్, కూరాకుల వలరాజు, 14,25,26, డివిజన్ల ముఖ్య నాయకులు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి.ఈలు స్వరూప రాణి, ధరణి కుమార్, ఏ.ఈలు నవ్య, జ్యోతి, సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సతీష్, ప్రేమ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ కనుసన్నల్లో సిట్ విచారణ

-సీబీఐ, ఈడీ అపాయింట్‌మెంట్ల ఇవ్వడం లేదు

-సిట్ పూర్తి కాకముందే, కేటీఆర్‌కు సమాచారం ఎలా వస్తుంది

-టీపీపీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కి సంబంధించి సీబీఐ ఈడీ అపాయిం ట్‌మెంట్ల కోసం టీపీపీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ రెండు సంస్థల నుంచి ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. దీనిపై మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రశ్నాపత్నం లీకేజీపై ప్రశ్నించినందుకు తమకు నోటీసులు ఇస్తున్నారని.. దోపిడీ దొంగతనం చేసిన కేటీఆర్ కు సమాచారం ఇస్తున్నారని మండిపడ్డారు. గత రెండు మూడు రోజులుగా సీబీఐ, ఈడి అపాయింట్‌మెంట్ల కోసం ప్రయత్ని స్తున్నానని.. కానీ రెండు సంస్థల డైరెక్టర్లు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదన్నారు. ఒక ఎంపీగా తాను అపాయింట్మెంట్ అడిగితే వాళ్ళు ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. ఇందులో కోట్ల రూపాయల కుంభకోణం, మనీలాం దరింగ్ జరిగిందని తెలిపారు. హవా లాతో పాటు విదేశాల్లో లావాదేవీలు జరిగాయన్నారు. ఇందులో పాలకులు, ప్రభుత్వాధికారుల పాత్ర ఉందని ఆరోపించారు. అవినీతి నిరోధక చట్టం, మనీలాండరింగ్ చట్టాలు వర్తిస్తాయన్నారు. సిట్ అధికారి అవినీతి నిరోధక చట్టం కింద ఒక్క సెక్షన్ కూడా పెట్టలేదని... తద్వారా ముఖ్యమైన వ్యక్తులను కాపాడేందుకు సిట్ అధికారి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అందుకే సీబీఐ, ఈడీ, ఐటీ శాఖలతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాల్సిందే అని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో లక్షలాది మంది ఇబ్బంది పడుతున్నారని.. ఇందులో మంత్రి కేటీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. కేటీఆర్ తత్తర, తొందరపాటు చూస్తే జనానికి స్పష్టంగా అర్థమవుతుందన్నారు. లీకేజ్‌కి పాల్పడిన వ్యక్తుల మధ్య గొడవతో ఇది బయటపడిందని చెప్పారు. రాష్ట్రంలో సంచలన ఘటనలు జరిగినప్పుడు, అందులో ప్రభుత్వ పెద్దల పాత్ర బయటపడినప్పుడు, పక్కదారి పట్టించడం కోసం మాత్రమే సిట్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ, అమ్మకం కుంభకోణంలో కూడా అలాగే చేశారని చెప్పారు. ఐటీ శాఖ మంత్రికి సంబంధం ఏంటని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారని... టీఎస్‌పీఎస్సీలో చైర్మన్ సహా అర్హత లేని ఏడుగురి నియామకంతోనే అవకతవకలకు పునాది వేశారని వ్యాఖ్యానించారు. కావలసిన వ్యక్తులను ప్రత్యేకంగా కూర్చోబెట్టి పరీక్షలు రాయించారన్నారు. వీటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం కప్పిపుచ్చిందని మండిపడ్డారు. ప్రశ్నాపత్రాల లీకేజీ బయటపడ్డ తర్వాత ఇది ఇద్దరు వ్యక్తులకు సంబంధించింది అంటూ కేటీఆర్ చెప్పారని... అప్పటికి నిందితులను కస్టడీలోకి కూడా తీసుకోలేదు. విచారణ జరగలేదన్నారు. విచారణ జరగకముందే కేటీఆర్‌కు ఈ విషయం ఎలా తెలిసిందని ప్రశ్నించారు. కేటీఆర్ పీఏ తిరుపతి, రాజశేఖర్ రెడ్డి పక్క పక్క మండలాలకు చెందినవారన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా రాజశేఖర్ రెడ్డిని చేర్చుకోవడంలో తిరుపతి పాత్ర ఉందని అన్నారు. ఇప్పుడు కేటీఆర్ మళ్ళీ బయటికి వచ్చి, తన పీఏ మీద ఆరోపణలు చేస్తున్నారంటూ మాట్లాడుతున్నారన్నారు. సిట్ పూర్తి కాకముందే, కోర్టుకు నివేదికలు అందించకముందే కేటీఆర్‌కు సమాచారం ఎలా వస్తుందని నిలదీశారు. కేటీఆర్‌కు నోటీసు ఇచ్చి ప్రశ్నించాలని తాను సిట్ అధికారిని డిమాండ్ చేసినట్లు చెప్పారు. కేటీఆర్‌కు నోటీసు ఇవ్వడం మాని, తనకు నోటీస్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ కనుసన్నల్లో సిట్ విచారణ జరుగుతోందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో కేటీఆర్ పీఏ తిరుపతి ఒక పావు మాత్రమే అని అన్నారు. ఇందులో కేటీఆర్ పాత్ర పూర్తిగా ఉందని తాను పునరుద్ఘాటిస్తున్నట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్‌కు సంబంధించి ఆరోపణలు చేసిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. దీంతో సిట్ ముందు హాజరై తన వద్ద ఉన్న ఆధారాలను సమర్పించిన విషయం తెలిసిందే.

గుడ్ న్యూస్..ఏప్రిల్ నుంచి మరో 7 జిల్లాలో రేషన్ కార్డుదారులకు బలవర్ధక బియ్యం

హైదరాబాద్, మార్చి 28: తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్(ఉ నీనీట ఔవలిబ) చెప్పింది. మరో ఏడు జిల్లాల పేదలకు వచ్చే నెల నుంచి రేషన్ కార్డుదారులందరికీ బలవర్ధక (ఫోర్టిఫైడ్)బియ్యం పంపిణీ చేయనున్న ట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్(ఓతినితిబబివతీ ఉ జీనిణబీశ్రీజీ) వెల్లడించారు. ఐరన్, ఫోలిక్యాసిడ్, విటమిన్ బి12లతో కూడిన బియ్యంతో సంపూర్ణ పోషణ ను అందించనున్నామని తెలిపారు. ఈమేరకు మంగళవారం హైదరాబా ద్‌లోని తన నివాసంలో పౌరసర ఫరాల శాఖ ఉన్నతాధికారులతో పంపిణీ ఏర్పాట్లపై సమీక్షించారు.

విడతల వారీగా రాష్ట్రవ్యాప్తంగా పంపిణీకి ఏర్పాట్లు సిద్ధం చేశామ న్నారు. ఏప్రిల్ నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకాలతో పాటు 7 జిల్లాల పరిధిలో ఉన్న ప్రతీ రేషన్ కార్డుదా రుకు బలవర్ధక బియ్యాన్ని అందిం చాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. 2021 సెప్టెంబర్‌లో జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో ఫైలట్ ప్రాజెక్టుగా మొదలైన బలవర్ధక బియ్యం పంపిణీ 2022 మే నుంచి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పంపిణీ చేస్తుందన్నారు. తాజాగా రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హన్మకొండ, మంచిర్యాల, నిర్మల్, ఖమ్మం, వికారాబాద్ జిల్లాల పరిధిలో ఏప్రిల్ నుంచి బలవర్ధక బియ్యం పంపిణీకి సర్వం సిద్ధం చేసిందని మంత్రి వెల్లడించారు. మిగతా జిల్లాల్లో సైతం విడతల వారీగా 2024 మార్చి వరకూ ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఇందు కోసం రాష్ట్రంలోని అన్ని మిల్లుల్లోనూ బ్లెండింగ్ యూనిట్లు ఏర్పాటయ్యాయని వివరించారు. సీఎంఆర్‌లో భాగంగా 35 లక్షల మెట్రిక్ టన్నులు ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించగా రాష్ట్ర ప్రజాపం పిణీ అవసరాల కోసం సివిల్ సప్లైస్ కార్పొరేషన్ 11 లక్షల మెట్రిక్ టన్నుల ను ఇప్పటికే సేకరించిందన్నారు. కోట్ల రూపాయల అధనపు బారానికి వెరవకుండా సీఎం కేసీఆర్ పేదల ఆరోగ్యం కోసం పాటుపడుతున్నారన్నారు.

మళ్లీ టెన్నిస్ కోర్టులో ఎప్పుడు అడుగుపెడతానో తెలియదు : నాదల్

న్యూఢిల్లీ, మార్చి 28: మాజీ వరల్డ్ నంబర్ 1 రఫెల్ నాదల్ కమ్‌బ్యాక్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను మెంటో కార్లో మాస్టర్స్ టోర్నీలో ఆడనున్నాడనే వార్తల్ని ఖండించాడు. ఇలాంటి తప్పుడు అవాస్తవాలను ఎవరు ప్రచారం చేస్తారో తెలియదని, నేను మళ్లీ టెన్నిస్ కోర్టులో ఎప్పుడు అడుగుపెడతానో చెప్పలేనని స్పెయిన్ బుల్ అన్నాడు.

'మోంటె కార్లో మాస్టర్స్ 1000 టోర్నమెంట్‌లో ఆడతానని కచ్చితంగా చెప్పలేను. రోజు రోజుకు కొంత మెరుగవుతున్నా. ఇదే నిజం. నేను పూర్తిగా కోలుకుని, ఫిట్‌నెస్ సాధించిన రోజు పునరాగమనం గురించి తెలియజేస్తాను' అని నాదల్ తెలిపాడు. ఏప్రిల్ నెలలో మోంటె కార్లో మాస్టర్స్ టోర్నీ ప్రారంభం కానుంది.

ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆఖరు

ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ రెండో రౌండ్‌లోనే నాదల్ ఇంటిదారి పట్టాడు. మెకంజీ మెక్‌డొనాల్డ్ (అమెరికా) చేతిలో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. ఆ తర్వాత నాదల్ రాకెట్ ముట్టలేదు. ఏ టోర్నమెంట్‌లోనూ పాల్గొనలేదు. 36 ఏళ్ల వయసున్న రఫా ఎడమ తొడ గాయంతో బాధపడుతున్నాడు. అతను మళ్లీ మైదానంలోకి దిగేందుకు మరింత సమయం పట్టనుంది. దాంతో, ఈ స్టార్ ప్లేయర్ ఈ ఏడాది చాలా టోర్నమెంట్లకు దూరమయ్యే అవకాశం ఉంది.

22 గ్రాండ్‌స్లామ్స్

క్లే కోర్ట్ కింగ్‌గా పేరొందిన ఈ స్పెయిన్ బుల్ టెన్నిస్ దిగ్గజ ఆటగాళ్లలో ఒకడు. కెరీర్‌లో 22 గ్రాండ్‌స్లామ్స్ గెలిచాడు. రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్ వంటి స్టార్ ప్లేయర్స్‌పై పై చేయి సాధించాడు. అయితే.. గాయాలు వెంటాడడంతో కొన్నిరోజులు టెన్నిస్‌కు దూరమయ్యాడు. పునరాగమనం తర్వాత మునపటి నాదల్‌ను గుర్తు చేశాడు. పవర్‌ఫుల్ బ్యాక్‌హ్యాండ్ షాట్లతో విరుచుకుపడి టైటిళ్లు సాధించాడు. సుదీర్ఘ కాలం వరల్డ్ నంబర్ 1గా కొనసాగాడు. అయితే.. ఈమధ్యే టాప్ -10లో చోటు దక్కించుకోలేక పోయాడు.

చదువు విలువ తెలుసుకుంటే ప్రతీ విద్యార్థి జీవితాల్లో వెలుగులు : మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, మార్చి 27 (నేటినిజం ప్రతినిధి): ప్రతి విద్యార్థి చదువు ప్రాధాన్యాన్ని తెలుసుకున్నప్పుడే వారి జీవితాల్లో వెలుగులు నిండుతా యని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

మంగళవారం మహబూబాబాద్‌లోని వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ప్రత్యేక అధ్యయన శిబిరం ముగింపు, పాద పూజ కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. లక్ష్యం వైపు ప్రోత్సహిస్తూ వారి ఎదుగుదలకు మార్గదర్శం కావాలని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో మార్పులు కొలమానం కాదని, మార్పు అవసరమని వెల్లడించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. మన ఊరు- మనబడికార్యక్రమం కింద రూ. 7 వేల కోట్ల తో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.

విద్యార్థులను సెల్‌ఫోన్, టీవీ మాధ్యమాలకు దూరంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రైవేటుకు ధీటుగా విద్యాభ్యాసం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేషే కుమార్, కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రేవలేషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్, డీఈవో రామారావు, ఆర్డీవో ఎల్ రమేశ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కంటే ఎక్కువ అభివృద్ధి చేశామని నిరూపిస్తే.. ఎన్నికల్లో పోటీ చేయను.. ముషీరాబాద్ ఎమ్మెల్యే సవాల్

హైదరాబాద్, మార్చి 28: బీఆర్ఎస్ హయాంలోనే ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, తమ కంటే ఎక్కువ అభివృద్ధి ఇతర నాయకులు చేసినట్లు నిరూపిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన కార్యకర్తలతో కలిసి ఆడిపాడారు. అనంతరం వృద్ధులతో కలిసి భోజనం చేశారు. నాగోలు కాత్యాయినీ గార్డెన్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా హాజరయ్యారు. అమీర్‌పేట జీహెచ్ ఎంసీ మైదానంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. పని చేసే నాయకులకే ప్రజలు పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు.

ముషీరాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ హయాంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని, తాము చేసిన అభివృద్ధి కంటే ఎక్కువ చేసినట్లు ఏ ప్రజా ప్రతినిధి అయినా నిరూపిస్తే వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రతిపక్ష నేతలకు సవాల్ విసిరారు. సోమవారం కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ మొదటగా బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ ముషీరాబాద్ నియోజక వర్గంలో నాలుగేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ యావత్ భారతదేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరిగిందన్నారు. కేంద్రం పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు పెంచిందని, జాతీయ మహిళా దినోత్సవం రోజే గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి మహిళలను అవమానించారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ మండిపడ్డారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు అంతర్గత రోడ్లను ఆధునీకరించినట్లు తెలిపారు.

కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

హైదరాబాద్, మార్చి 28:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్(ఓతినితిబబివతీ ఐఖీ)కు జాతీయంగా, అంతర్జాతీయంగా వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ మండిపడ్డారు. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ఎల్పీలో కేపీ వివేకానంద మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్.. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సంచలనాల కోసం బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేపర్ లీకేజీకి సంబంధించి కేటీఆర్ అన్ని విషయాలు సమగ్రంగా చెప్పేసరికి రేవంత్ రెడ్డి అధికారులపై ఆరోపణలు చేయడం మొదలు పెట్టారు. ఆయా గ్రామాల్లో ఎంత మంది గ్రూప్-1 ఎగ్జామ్‌రాశారో తెలియడానికి అధికారుల సాయం కావాలా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బీజేపీకి ఏజెంట్‌లా పని చేస్తున్నారని ధ్వజమెత్తారు. సిట్ అధికారిని ఆంధ్రా అధికారి అని అనడం సరైంది కాదన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తి రేవంత్.. ఆయన ఇప్పుడు నీతులు చెబుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. రాహుల్‌పై అనర్హత వేటు వేసిన బీజేపీతో రాహుల్ కలిసిపోయాడని విమర్శించారు.

కేటీఆర్‌కు నీతులు బోధించే స్థాయి బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌కు లేదు అని కేపీ వివేకానంద ం చేశారు. సంస్కారం నేర్పితే ముందుగా బండి సంజయ్‌కు రఘునందన్ నేర్పాలి. రఘునందన్ ఓ కాగితపు పులి అని విమర్శించారు. ఎక్కడ ఏ పని చేయాలో రఘునందన్‌కు తెలియదని కేపీ వివేకానంద పేర్కొన్నారు.

పెరుగుతున్న ధరలతో సామాన్యులు సతమతం : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ , మార్చి 28: కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ పెంచుతున్న నిత్యవసర ధరల వల్ల సామాన్యులు సతమతమవుతున్నారని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ నియోజక వర్గంలోని మామడ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

రైతులు, సామాన్య ప్రజల ఆదాయాన్ని పెంచేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రధాని మోదీ ధరలను పెంచుతూ సామాన్యులపై మోయలేని భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఇంటికీ గ్యాస్ కనెక్షన్లు అందజేసి కట్టెల పొయ్యి నుంచి విముక్తి కలిగిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

పెట్రోల్, డీజిల్‌ధరలతో వాహనదారుఅల్లాడిపోతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ప్రజల గురించి ఎంతో గొప్పగా ఆలోచించే వ్యక్తి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటం అందరి అదృష్టమన్నారు. కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేసి మరోసారి పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు.

అయ్యప్ప భక్తులతో వెళ్తూ లోయలో పడిన బస్సు.. 60 మందికి గాయాలు

తిరువనంతపురం, మార్చి 28:కేరళలో కొండలు, లోయలతో కూడిన ప్రదేశాలు ఎక్కువ. ముఖ్యంగా శబరిమల అయ్యప్పస్వామి సన్నిధికి వెళ్లే దారిలో దాదాపు 40 కిలోమీటర్ల దూరం కొండలు, లోయలతో కూడిన రహదారే ఉంటుంది.

ఈ దారిలో వాహనం డ్రైవర్ ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం బారినపడాల్సిందే. అందుకే అక్కడ అప్పుడప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

తాజాగా తమిళనాడు నుంచి 60 మంది అయ్యప్ప భక్తులతో వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. పథనంథిట్ట జిల్లాలో బస్సు అదుపు తప్పి లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న అయ్యప్ప భక్తులందరికీ గాయాలయ్యాయి. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

మార్చి 30న మద్యం దుకాణాలు, బార్‌లు బంద్..

హైదరాబాద్, మార్చి 28:ఈ నెల (మార్చి) 30న శ్రీరామ నవమి సందర్భంగా హైదరాబాద్ లో మార్చి 30వ తేదీన మద్యం దుకాణాలు, బార్లు బంద్ చేయనున్నారు. ఫైవ్ స్టార్ హోటళ్లతో సహా బార్ రూమ్‌లు, వైన్ షాపులు, రిజిస్టర్డ్ క్లబ్‌లు, పబ్‌లను మూసివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

మార్చి 30 ఉదయం 6 గంటల నుండి మార్చి 31 ఉదయం 6 గంటల వరకు దుకాణాలు మూసివేయబడతాయి.

ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఒక లక్ష మంది లబ్ధిదారులకు డిజిటల్ సాధికారిత నైపుణ్యం

హైదరాబాద్, మార్చి 28:డిజిటల్ లిటరసీ మరియు ఈ?గవర్నెన్స్ కోసం రిసోర్స్ కేంద్రాలను విజయ నగరం , విశాఖపట్నం మరియు వై ఎస్ ఆర్ జిల్లాల్లో ఏర్పాటు చేశారు? కమ్యూనిటీ సభ్యులకు డిజిటల్ అంబాసిడర్లుగా శిక్షణ అందించడంతో పాటుగా ఈ గవర్నెన్స్ టూల్స్‌ను కమ్యూనిటీకి అందుబాటులో ఉంచనున్నారు? ఈ కార్యక్రమం దాదాపు 1400 మంది యువతకు అభ్యాస అవకాశాల పరంగా అంతరాలను పూరిస్తూ అవసరమైన నైపుణ్యాలను అందించనుందిగుంటూరు , మార్చి 28, 2023 : నాస్కామ్ ఫౌండేషన్, డీఎక్స్‌సీ టెక్నాలజీ భాగస్వామ్యంతో ఆంధ్ర ప్రదేశ్ లో మూడు డిజిటల్ రిసోర్స్ కేంద్రాలను ప్రారంభించింది. దీనిద్వారా డిజిటల్ మరియు ఆర్థికాంశాల పరంగా అత్యంత కీలకమైన అంశాలను తెలుపడంతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా సరళీకృత డిజిటల్ పరిష్కారాలను సైతం అందించనుంది. ఈ కార్యక్రమం ద్వారా విజయ నగరం , విశాఖపట్నం వై ఎస్ ఆర్ జిల్లాల్లో ఒక లక్ష మంది వ్యక్తులకు డిజిటల్ అక్షరాస్యత అందంచడంతో పాటుగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో దాదాపు 1400 మంది వ్యక్తులకు సాంకేతికోధారిత నైపుణ్యమూ అందించడం ద్వారా నైపుణ్య అంతరాలను పూరిస్తారు. నాస్కామ్ ఫౌండేషన్ సీఈఓ నిధి భాసిన్ మాట్లాడుతూ ''డిజిటల్ సాధికారిత కలిగిన సమాజం తో పాటుగా విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ చేరుకోవడానికి డిజిటల్ అక్షరాస్యత వృద్ధి చేయడం భారతీయ యువత నడుమ ఉన్న నైపుణ్య అంతరాలను పూరించడం చేయనున్నారు. డీఎక్స్‌సీ సాంకేతిక తతో నాస్కామ్ ఫౌండేషన్ భాగస్వామ్యం చేసుకుని భారతదేశం లో బీద, మారు మూల ప్రాంత వినియోగదారులకు సాంకేతికను అందుబాటులోకి తీసుకువస్తుంది'' అని అన్నారు .డీఎక్స్‌సీ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్, ఇండియా హెచ్‌ఆర్ లీడ్ లోకేంద్ర సేథీ మాట్లాడుతూ "యువతకు తగిన విద్య, నైపుణ్య అవకాశాలు అందించడం ద్వారా మన సమాజ వెన్నుముకను శక్తివంతం చేస్తూ మా సామాజిక బాధ్యత లక్ష్యానికి కట్టుబడి ఉన్నాము. నాస్కామ్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా మేము స్థిరంగా మా లక్ష్యం దిశగా పయణిస్తున్నాము" అని అన్నారు.

ఆ నోటీసులకు కట్టుబడి ఉంటా.. బంగ్లాను ఖాళీ చేస్తా : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మార్చి 28: ప్రభుత్వం కేటాయించిన అధికారిక బంగ్లా ను ఖాళీ చేయాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కి లోక్‌సభ హౌసింగ్ కమిటీ సోమవారం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ నోటీసులపై తాజాగా రాహుల్ స్పందించారు. తన హక్కులకు భంగం కలగకుండా, ప్రభుత్వ నోటీసులకు కట్టుబడి ఉంటానని అన్నారు. అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తానని చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వానికి రాహుల్ లేఖ రాశారు.

'నాలుగు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన నేను ఇక్కడే గడిపాను. ఈ భవనంతో ఎన్నో మధుర జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయి. వాటన్నింటికీ ప్రజలే కారణం. వారికి రుణపడి ఉంటాను. నా హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వ నోటీసులకు కట్టుబడి ఉంటాను. అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తాను' అని రాహుల్ పేర్కొన్నారు. 2019 పరువు నష్టం కేసులో గుజరాత్‌లోని సూరత్ కోర్టు రాహుల్‌కు రెండేండ్లు జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పుతో రాహుల్‌పై లోక్‌సభ సెక్రటేరియట్ ఎంపీ గా అనర్హత వేటు వేశారు. దీంతో పార్లమెంట్ సభ్యులకు కేటాయించే అధికారిక బంగ్లాను ఖాళీ చేయాలంటూ లోక్‌సభ హౌసింగ్ కమిటీ రాహుల్‌కు నోటీసులు ఇచ్చింది.


చోధించు !
పోరాడు !!
సమీకరించు !!
అందరికీ ఆహ్వానం
ప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు
మాతాదీన్
పుస్తక ఆవిష్కరణ
హిందీ మూలం : సూరజ్ పాల్ చౌహాన్
అనువాదం : డా॥ జి.వి. రత్నాకర్
తేది: 29.03.2023 బుధవారం, సా.5 గంటలకు,
రవీంద్ర భారతి, సెమినార్ హాల్ 1st Floor
అధ్యక్షత : బండి మరియ కుమార్, IPS (Rtd. DGP M.P)
ముఖ్య అతిథులు : కందుల నాగేశ్వర రావు, జాతీయ అధ్యక్షులు, సేవా స్టంబ్, న్యూఢిల్లీ
యం.ఎస్. మీనా, జనరల్ సెక్రటరీ ఫైనాన్స్, సేవా స్టంబ్
విశిష్ట అతిథులు : జి. రవిబాబు IAS(Rtd)
తుల్లిమల్లి విల్సన్ సుధాకర్, పూర్వ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, ఇండియా టూరిజం
డా॥ జల్లి విద్యాధర్, IRS. అసిస్టెంట్ కమీషనర్ GST
డా॥ మామిడి హరికృష్ణ, డైరెక్టర్, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం
గౌరవ అతిథులు : ప్రొఫెసర్ ఇ. సుధారాణి, డైరెక్టర్, GRCR & D, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ
డా॥ మాయాదేవి హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిందీ, ఉస్మానియా యూనివర్సిటీ
డా॥ సంగిశెట్టి శ్రీనివాస్, ప్రముఖ చరిత్రకారుడు
డా॥ కోయి కోటేశ్వరరావు, ప్రముఖ కవి, విమర్శకుడు
ఆహ్వానం : డా॥ నిమ్మ బాబురావు, సామాజిక ఉద్యమకారుడు
సభా నిర్వహణ : పి. శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ కవి అనువాదకుడు
రచయిత స్పందన : డా॥ జి.వి. రత్నాకర్, హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిందీ
మౌలానా అజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ
అడ్వ